News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :117 | ఖమ్మం | శనివారం, జూన్ 6, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

- పాకిస్థాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్
- గిల్గిత్-బాల్టిస్థాన్ ప్రాంతం మాదే, వెంటనే ఖాళీ చేయండి
- పాక్ ఎన్నికల ప్రణాళికపై భారత్ ఆగ్రహం

## ఆ ప్రాజెక్టులను ఏడాదిలోగా
# పూర్తిచేస్తాం



- బీఆర్ఎస్ 10 ఏళ్లు, నా 30 నెలల పాలనపై చర్చకు సిద్ధమా?
- కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్
- కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- పాలమూరు గడ్డపై భవిష్యత్‌లో ఒక్కరిని కూడా గెలవనివ్వమని శపథం
- కేసీఆర్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని సవాల్

హైదరాబాద్

పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ జెండా ఎగురనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి శపథం చేశారు. గద్దెలు దిగాలి, దిమ్మెలు కూలాలి అని అన్నారు. పాలమూరు గడ్డపై భవిష్యత్?లో ఒక్కరిని కూడా గెలవనివ్వమని అన్నారు. 30 నెలల కాంగ్రెస్ పాలన చెబితే రామాయణం, రాస్తే భారతం అవుతందన్నారు. కేసీఆర్ పదేళ్లపాలన, తన 30 నెలల పాలనపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. పాలనపై చర్చలో తాను ఓడితే క్షమాపణ చెబుతానని రేవంత్ రెడ్డి అన్నారు. జడ్చర్ల సమీపంలోని గంగాపూర్ వద్ద బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గోదావరి జలాల్లో జరిగిన అన్యాయంపై మహారాష్ట్ర సీఎంను అడుగుతామని, అవసరమైతే కడుగుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాగైనా తుమ్మిడిహట్టి వద్ద గోదావరిపై ప్రాణహిత- చేవెళ్ల కడతామన్నారు. గోదావరి వివరాలు 2లో..



## రాష్ట్రవ్యాప్తంగా 3 రోజుల పాటు
# భారీ వర్షాలు

- పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ
- తెలంగాణ వ్యాప్తంగా మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు
- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం
- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్


రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇవాళ రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నాగర్ కర్నూల్, వివరాలు 2లో..



## భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

- 5గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ల అభివృద్ధి
- డేటా సెంటర్ దిగ్గజం ఎయిర్‌ట్రంక్ భారీ ప్లాన్
- ఇండియాలో రూ.3లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధం


## లాసెట్‌లో మావోయిస్టు
# మాజీ అగ్రనేత సత్తా



- 349వ ర్యాంకు సాధించిన దేవ్‌జీ
- ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్ష రాసిన మావోయిస్టు మాజీ అగ్రనేత
- గురువారం విడుదలైన లాసెట్ ఫలితాల్లో సత్తా
- 57 మార్కులు సాధించి 349వ ర్యాంకు కైవసం చేసుకున్న తిప్పిరి తిరుపతి

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది
- గత 12 ఏళ్లుగా కాంగ్రెస్ గందరగోళాన్ని సృష్టిస్తూ అవకాశాలకై ప్రయత్నిస్తోంది
- కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారు
- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు





## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

- దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, సరిహద్దుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా


# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు



- తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు
- విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది
- కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి.
- రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా చాటాయి
- రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు

హైదరాబాద్

రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. 2014 జూన్ 2న రాష్ట్ర విభజన అధికారికంగా జరిగింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు. విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది. కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. ఉమ్మడి రాష్ట్రపరంగా దక్షిణాది రాష్ట్రాల్లో వెనుకబాటు కనిపించినా.. రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా వివరాలు 2లో..



## పారిశ్రామిక వ్యర్థాలతో
# రోడ్ల నిర్మాణం

- వన్యప్రాణుల కోసం సేఫ్ టన్నెల్స్
- గ్రీన్ హైవేల దిశగా ఎన్‌హెచ్ఏఐ అడుగులు
- థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌తో రహదారుల నిర్మాణం
- వర్షపు నీటి సేకరణకు 13 సరోవరాలు
- శబ్ద కాలుష్యం నుంచి రక్షణ కోసం శబ్ద నిరోధకాల ఏర్పాట్లు

# కర్రెగుట్టల్లో ప్రగతి 'పథాలు'

- చివరి దశకు చేరుకుంటున్న రహదారి నిర్మాణాలు
- అభయారణ్యంలో అభివృద్ధి పనులు వేగవంతం
- 28 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి
- ఎకో టూరిజంగానూ రూపొందించేందుకు ఏర్పాట్లు
- ఛత్తీస్‌గఢ్ నుంచీ 10 కిలోమీటర్ల రహదారి పనులతో రాకపోకలకు మార్గం సుగమం
- కర్రెగుట్టల్లో అభివృద్ధి పనులు



హైదరాబాద్

కర్రెగుట్టల పేరు వినగానే మావోయిస్టులకు కంచుకోట, దట్టమైన అటవీ ప్రాంతంగానే మదిలో మెదులుతుంది! తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఇరు రాష్ట్రాల్లో ఈ దండకారణ్యం విస్తరించి ఉంది. సెలయేళ్లు, వాగులు, గుహలు, కొండలకు నిలయమైన ఈ ప్రదేశం ఎన్నో ఏళ్లుగా మావోయిస్టులకు పెట్టనికోటగా వర్ధిల్లింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ చేపట్టడం ద్వారా వివరాలు 2లో..

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
శనివారం | తెలంగాణ
6 జూన్ 2026
cknews@gmail.com



Follow: @cknews

# లాసెట్‌లో మావోయిస్టు మాజీ అగ్రనేత సత్తా

మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి (దేవ్‌జీ) న్యాయవాద వృత్తిలో కొనసాగాలనుకుంటున్నారు. దీనికోసం ఇటీవల ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్షలు రాశారు. ఆ ఫలితాలు గురువారం విడుదల కాగా, దేవ్‌జీ 57 మార్కులు సాధించి 349వ ర్యాంకును సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో ఆయన పోలీసులకు లొంగిపోయిన విషయం తెలిసిందే.

**ఇటీవల ఇంటర్ పరీక్షకు హాజరు**

దేవ్‌జీ 1980-82 సంవత్సరాల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (ఎంపీసీ) చదివారు. అయితే ఓ సబ్జెక్టు మిగిలిపోవడంతో ఆయన ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతిని తీసుకున్నారు. మే 13న ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష రాశారు. దీనికి సంబంధించిన ఫలితాలు ఇంకా విడుదల కాలేదు. న్యాయ విద్యలో చేరాలనే కోరికతో ఈ ప్రవేశ పరీక్షలు రాసి అర్హత సాధించారు. 57 మార్కులతో 349వ ర్యాంకును కైవసం చేసుకున్నారు.

**ఫలితాలు విడుదల చేసిన ఉన్నతాధికారులు**

తెలంగాణ లాసెట్, తెలంగాణ పీజీఎల్‌సెట్ -2026 ప్రవేశ పరీక్షల ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేశారు. పీజీ లా కామన్



ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ పీజీఎల్‌సెట్), మూడు, ఐదు సంవత్సరాల లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ లాసెట్) ప్రవేశ పరీక్షలను ఈ సంవత్సరం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం మే 18న నిర్వహించింది.

**లాసెట్ ఫలితాలిలా**

లాసెట్ ప్రవేశ పరీక్షల్లో సుమారుగా 73 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈసారి 66,864 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 54,374 మంది ఈ పరీక్షలు రాశారు. అందులో 39,673 మంది కనీస మార్కులు సాధించారు. వీరంతా కన్వీనర్ కోటా కింద సీట్లు పొందేందుకు అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో 60 సంవత్సరాలు దాటిన వారు మూడేళ్ల ఎల్ఎల్‌బీలో 348 మంది, ఐదేళ్ల ఎల్ఎల్‌బీలో 21 మంది ఉండగా ఎల్ఎల్ఎంలో 82 మంది అర్హత సాధించారని వెల్లడించారు.

**అసలెవరీ దేవ్‌జీ**

జగిత్యాల జిల్లా కోరుట్లకు చెంది తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్? జీ ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్నారు. తర్వాత 1980 దశకంలో నాటి పీపుల్స్?వార్? కార్యక్రమానికి ఆసక్తుడై దానిలో చేరారు. అప్పట్లో జగిత్యాల జైత్రయాత్రతో ఉత్తర తెలంగాణలో ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమ ప్రభావంతో అప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. చదువును మధ్యలోనే వదిలేసి రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ భావజాలానికి ఆకర్షితుడయ్యారు. అనంతరం తిప్పిరి తిరుపతి ఉద్యమంలోకి ప్రవేశించారు.


**అనేక పేర్లతో చలామణి అవుతూ**

తెలుగు, హిందీ, గోండి భాషల్లో దేవ్?జీ అనర్గళంగా మాట్లాడగలరు. ఈయన దేవ్‌జీ, సుదర్శన్?, సంజీవ్?, కుమ్మదాదా అనే ఇరత పేర్లతో చెలామణి అయ్యారు. దేవ్?జీ మొదట్లో గడ్చిరోలి ప్రాంతంలో దళ సభ్యుడిగా చేరారు. తర్వాత ఏరియా, డివిజినల్ కమాండర్?గా అనేక పదవుల్లో పనిచేశారు. దండకారణ్యం ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2001లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు ఇన్‌ఛార్జిగానూ గతంలో పనిచేశారు. సెంట్రల్ రీజినల్ బ్యూరో(సీఆర్‌బీ)కు దేవ్?జీ మార్గదర్శకత్వం వహించారు. పొలిట్ బ్యూరోలో సభ్యుడిగానూ ఉన్నారు.

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు

-మొదటిపేజీ తరువాయి

చాటాయి. ఇక రాజకీయంగా సైతం తనదైన మార్కు చాటుకున్నాయి రెండు రాష్ట్రాలు. రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు. అయినా సరే తన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించారు.రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అనుభవజ్ఞులకు ప్రాధాన్యమిచ్చారు. ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో కెసిఆర్ కు ఛాన్స్ ఇచ్చారు. రాజధాని లేని ఏపీని చంద్రబాబు అయితేనే అభివృద్ధి చేయగలరని ప్రజలు ఆశించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ ను గుర్తించి.. అదే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలరని భావించి అవకాశం కల్పించారు. అయితే ఏపీలో ఐదేళ్లకే అధికార మార్పిడి చేశారు. తెలంగాణలో మాత్రం కెసిఆర్ కు తొమ్మిదేళ్లపాటు అవకాశం కల్పించారు. మూడోసారి ఛాన్స్ ఇవ్వకపోగా.. ఏపీలో చంద్రబాబుకు మాత్రం రెండో ఛాన్స్ ఇచ్చి బ్యాలెన్స్ చేశారు. తెలంగాణకు విద్యుత్ సమస్యలు, ఆంధ్రకు ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని ఎక్కువ మంది అంచనా వేశారు. కానీ ఆ సమస్యలన్నింటినీ రెండు రాష్ట్రాలు అధిగమించాయి అని చెప్పవచ్చు. ఉమ్మడి రాష్ట్రపరంగా వెనుకబాటు ఉన్నా.. విభజిత రాష్ట్రాలుగా మిగతా దక్షిణాది రాష్ట్రాలకు గట్టి పోటీ ఇచ్చాయి.ఏపీలో మధ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు ప్రజలు. తెలంగాణలో రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి ఛాన్స్ కల్పించారు. ఇలా రాజకీయంగా కూడా బ్యాలెన్స్ చేశారు ఉభయ రాష్ట్రాల ప్రజలు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పుష్కర కాలంలోనే అంతరం పోయింది. మళ్లీ పాత రోజులు మాదిరిగానే సోదర భావం పెరిగింది. పారిశ్రామికంగా తెలంగాణ అభివృద్ధి



సాధించగా.. ఏపీ కూడా నవనిర్మాణ దిశ గా అడుగులు వేసింది. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మధ్య కొన్ని రకాల విభజన సమస్యలు ఉండిపోయాయి. చంద్రబాబు, కెసిఆర్ సమయంలో జరగలేదు. కెసిఆర్ కు మిత్రుడైన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మోక్షం కలగలేదు. కానీ ఇటు చంద్రబాబు, అటు రేవంత్ వచ్చిన తర్వాత మాత్రం పురోగతి పెరిగింది. రాష్ట్ర విభజనతో ఏపీ ప్రజలు బాధపడ్డారు మొదట్లో. కానీ పుష్కరకాలం తర్వాత మాత్రం మంచిదే అన్న అభిప్రాయానికి వచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రారంభంలో సంబరపడ్డారు. కానీ ఇప్పుడు ఉమ్మడిగా ఉంటేనే కొంత కలిసి వచ్చేదేమో అనే రీతిలో ఆలోచన చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్ అనేది అక్కడి ప్రజల్లో తగ్గింది. ఆ సెంటిమెంట్తో రాజకీయాలు చేసిన పార్టీల హవా కూడా తగ్గింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి. ప్రజల ఆకాంక్ష కూడా అదే.

# గ్రేటర్ ఎన్నికల కోసం త్రిశూల వ్యూహం

**సికింద్రాబాద్ :** హైదరాబాద్ వేదికగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభకు పర్మిషన్ నిరాకరణ.. ఆ తర్వాత జరిగిన హైడ్రామా టాలీవుడ్ యాక్షన్ సినిమాను తలపిస్తోంది. పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, నేతలు ఊహించని స్థాయిలో అగ్రెసివ్‌గా దాడికి దిగడం వెనుక.. కేవలం ఒక ప్రెస్ మీట్ వివాదం మాత్రమే లేదు. దీని వెనుక వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికలను ప్రభావితం చేయగల అత్యంత లోతైన త్రిశూల వ్యూహం దాగి ఉందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఒక ఇండోర్ మీటింగ్ పెట్టుకుంటే.. దానికి పర్మిషన్ నిరాకరించడమే కాకుండా, గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్ వంటి వారు ప్రెస్ మీట్లు పెట్టి పవన్‌ను తెలంగాణ వ్యతిరేకి గా ప్రొజెక్ట్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కాంగ్రెస్ ఇంతలా రియాక్ట్ అవ్వడం వెనుక ఒక స్పష్టమైన ఫియర్ సైకాలజీ కనిపిస్తోంది. పవన్ వెనుక కేంద్రంలోని బీజేపీ పెద్దల హస్తం ఉందనేది కాంగ్రెస్ అనుమానం. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఒంటరిగా ఢీకొట్టడం బీజేపీకి కష్టమే అయినా.. అదే బీజేపీకి పవన్ కల్యాణ్ గ్లామర్, గ్రేటర్ హైదరాబాద్‌లోని సెటిలర్ల ఓట్లు జతకలిస్తే సమీకరణాలు తారుమారవుతాయని కాంగ్రెస్ భయపడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే పోటీ చేసినా పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. కానీ, అప్పటి పరిస్థితి వేరు, ఇప్పటి పరిస్థితి వేరు. నాడు ఏపీలో పవన్ కల్యాణ్ కేవలం ఒక నేత మాత్రమే. కానీ నేడు ఏపీలో డిప్యూటీ సీఎంగా పవన్ ఇక్కడికి వచ్చారు. ఆయన గ్రాఫ్ ఇప్పుడు పీక్స్‌లో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 30 నుంచి 40 శాతం ఉన్న ఆంధ్రా సెటిలర్లు, కమ్మ-కాపు సామాజికవర్గాలు, యువతలో పవన్‌కు ఉన్న క్రేజ్.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ అవకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అందుకే, పవన్‌కు ఇక్కడ స్పేస్ ఇవ్వకూడదని కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ వివాదంలో అత్యంత ఆసక్తికరమైన మలుపు.. పవన్ కల్యాణ్ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్‌ను కడిగిపారేస్తూనే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ప్రశంసలు కురిపించడం. కేసీఆర్ ఒక గొప్ప సంస్కృతి గల నాయకుడని, ఆయన ఎప్పుడూ ఆంధ్రా




ప్రజలను అగౌరవపరచలేదని పవన్ సర్టిఫికేట్ ఇచ్చారు. దీనికి తగ్గట్లుగానే కేటీఆర్.. పవన్ కల్యాణ్ విషయంలో ప్రజాస్వామికంగా స్పందించారు. గతంలోనూ జనసేన పోటీ చేసిందని గుర్తు చేశారు. పవన్‌ను నేరుగా విమర్శించకుండా చాలా జాగ్రత్త పడ్డారు. పవన్ కల్యాణ్ పట్ల బీఆర్ఎస్ సాఫ్ట్ కార్నర్ మెయింటైన్ చేయడం వెనుక భవిష్యత్తు పొలిటికల్ ఫ్రెండ్‌షిప్ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అలాగే పవన్ కూడా తనకు కేటీఆర్ మంచి స్నేహితుడని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ వ్యూహం చాలా స్పష్టంగా ఉంది. పవన్ కల్యాణ్‌కు బీఆర్ఎస్, బీజేపీ జతకట్ట కుండా ఉండాలంటే.. ముందుగా పవన్‌ను తెలంగాణ అస్తిత్వానికి శత్రువు గా చిత్రించాలి. తెలంగాణ ఎవరి అయ్య జాగీరు కాదు అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని.. ఆయన తెలంగాణ అమరవీరులను, గద్దర్ వంటి ఐకాన్లను అవమానించారంటూ కాంగ్రెస్ సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేస్తోంది. ఒకవేళ బీఆర్ఎస్ గనుక పవన్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తే.. అప్పుడు బీఆర్ఎస్‌ను కూడా తెలంగాణ ద్రోహిగా ముద్ర వేసి, సెంటిమెంట్‌తో పొలిటికల్ మైలేజ్ పొందాలనేది రేవంత్ రెడ్డి మార్క్ స్కెచ్ అనుకోవచ్చు.రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా మారిన పరిణామాలతో.. వచ్చే అసెంబ్లీ లేదా గ్రేటర్ ఎన్నికల నాటికి బీజేపీ + బీఆర్ఎస్ + జనసేన కూటమిగా ఏర్పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఏపీలో జగన్‌ను గద్దె దించడానికి మూడు భిన్న ధ్రువాలు ఎలాగైతే కలిసాయో.. రేపు తెలంగాణలో రేవంత్ రెడ్డిని గద్దె దించడానికి బీజేపీ-జనసేనతో బీఆర్ఎస్ జతకట్టే అవకాశాలను కొట్టిపారేయలేం.ఏది ఏమైనప్పటికీ, పవన్ కల్యాణ్ హైదరాబాద్ ఎంట్రీతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ చేస్తున్న అగ్రెసివ్ అటాక్.. పవన్‌ను వెనక్కి నెట్టడం పక్కన పెడితే, ఆయనను తెలంగాణ పాలిటిక్స్‌లో మరింత సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మార్చేసింది. పవన్ వెనుక ఉన్న బీజేపీ వ్యూహాలు, బీఆర్ఎస్ వేస్తున్న అడుగులు చూస్తుంటే.. మున్ముందు తెలంగాణలో ఊహించని పొలిటికల్ ఈక్వేషన్లు తెరపైకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఆ ప్రాజెక్టులను ఏడాదిలోగా పూర్తిచేస్తాం

-మొదటిపేజీ తరువాయి

జలాలపై మహారాష్ట్ర సీఎం దాగుడుమూతలు అడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. చర్చలకు రమ్మంటే కూడా రాకుండా పారిపోతున్నారని ఆక్షేపించారు. రైతుల కష్టాలు తీర్చేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తామన్న ఆయన కృష్ణా జలాల వివాదం 60 ఏళ్లుగా రావణకాష్ఠంలా రగులుతోందన్నారు. పక్కరాష్ట్రంతో చర్చలు జరిపి డిసెంబర్ లోగా పాలమూరు జలాలపై అనుమతులు సాధిస్తామన్నారు. ఏపీపై ఒత్తిడి తెచ్చి లేదా కొట్లాడి ఎన్?వోసీ తీసుకొస్తామన్నారు.

పాలమూరు రంగారెడ్డికి 90 టీఎంసీల నీళ్లకు అనుమతులు సాధిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిండి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నీళ్లకు అనుమతులు సాధించే బాధ్యత తనదని పేర్కొన్నారు. ఉద్దండాపూర్ వరకు ప్రాజెక్టులను ఏడాదిలోగా పూర్తి చేస్తామని వివరించారు. రెండున్నరేళ్లలో జూరాల వద్ద కొత్త రిజర్వాయర్?ను నిర్మిస్తామని చెప్పారు. కర్ణాటక, మక్తల్ సరిహద్దుల్లో బ్రిడ్జి కమ్ బ్యారెజ్?ను కడుతామన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులను ఇస్తామని తెలిపారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్?ను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని వివరించారు. పాలమూరు జిల్లాను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కారు అని ప్రజలతో కలిసి సీఎం నినాదించారు.

"కేసీఆర్, ఆయన కుమారుడు, మనవడు రాజ్యాలు ఏలుతారట. వృత్తి పనులు చేసుకునేవారు ఏళ్ల తరబడి అలాగే ఉండాలట. 20 ఏళ్ల క్రితం మీ జిల్లాలో నాటిన మొక్క తెలంగాణ సీఎంగా వృక్షమై నిలబడ్డాడు. నాటి మాదిరిగానే పాలమూరులో ఇప్పుడూ 10 లక్షల ఎకరాలకే నీళ్లు అందుతున్నాయి. గతంలో పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులను పట్టించుకోలేదు. రూ.22 వేల కోట్లలో రూ.8 వేల కోట్లు పాలమూరు ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. 200 ఎకరాల్లో ఎడ్యుకేషన్ క్యాంపస్ ఏర్పాటు చేసుకుంటున్నాం. రెండు పడక గదుల ఇళ్లు కట్టినచోటే మీరు ఓట్లు అడగాలి. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే నేను ఓట్లు అడుగుతా. మీకు డిపాజిట్ వస్తే నా పేరు మార్చుకుంటా"

మీరు చేసిన పాపాలు ప్రజలు మరువరు : కరీంనగర్‌లో ఓడిపోతానేమోనని ఒక నేత పాలమూరుకు వచ్చారని సీఎం రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నామని, పాలమూరు నుంచి పార్లమెంటు సభ్యుడిగా కేసీఆర్‌ను గెలిపించుకున్నామని గుర్తు చేశారు. ఐదేళ్లు పార్లమెంటు సభ్యుడిగా ఉన్నా ఐదుసార్లు కూడా పాలమూరుకు రాలేదని ఆరోపించారు. మేకవన్నెన పులి అని తెలియక కేసీఆర్‌ను ప్రజలు రెండుసార్లు గెలిపించారని, బీఆర్ఎస్ నేతలు పాదయాత్రలు కాదు, పొర్లుదండాలు పెట్టినా పాపాలు తీరవన్నారు. మీరు చేసిన పాపాలను ఎన్నటికీ ప్రజలు మరువరని రేవంత్ రెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారంపై రైతులకు ఎప్పుడైనా భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు.

## రాష్ట్రవ్యాప్తంగా 3 రోజుల పాటు భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. శనివారం (రేపు) నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, నాగర్?కర్నూల్ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. రాష్ట్రంలోని మిగతా అనేక ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షాల కారణంగా రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల్లో క్రమంగా రెండు నుండి మూడు డిగ్రీల ఎండ తగ్గే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించనున్నట్లు ప్రకటించింది.

**నేటి వర్షపాతం ఇలా**

నేడు హైదరాబాద్, జనగామ, వరంగల్, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మంచిర్యాల జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. భద్రాద్రి, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయని వెల్లడించింది. పలు జిల్లాల్లో గంటకు 40-60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

## కర్రెగుట్టల్లో ప్రగతి 'పథాలు'



-మొదటిపేజీ తరువాయి

దాదాపు ఇక్కడున్న మావోయిస్టులందరూ జన జీవనంలో కలిసిపోయారు. ప్రస్తుతం కర్రెగుట్టలో శాంతియుత వాతావరణం నెలకొంది. క్రమంగా ఈ ప్రాంతం ప్రగతి బాట పట్టి ఎకో టూరిజం దిశగా వడిగా అడుగులు వేస్తోంది. అడవులకు నెలవైన ములుగు జిల్లాలో అటవీ సోయగం పర్యాటకులను మరింత ఆకర్షిస్తోంది.

ఇరు రాష్ట్రాల సమన్వయంతో : మావోయిస్టుల ప్రాబల్యంతో ఒకప్పుడు కర్రెగుట్టలో అడుగు పెట్టడానికి సంక్లిష్టంగా ఉండేది. కానీ నేడు ఈ కీకారణ్యం సైతం అభివృద్ధి పథం వైపు అడుగులేస్తుంది. ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా వాజేడు మండలంలోని మురుమూరు నుంచి పామునూరు, డోలి, జెల్లా ప్రాంతాలను కలుపుకుంటూ రూ.30 కోట్ల వ్యయంతో దాదాపు 28 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తి చేశారు. ఛత్తీస్?గఢ్? రాష్ట్ర పరిధిలో ఉన్న ఊసూరు ఠానాలోని పూజారికాంకేర్?ను అనుసంధానిస్తూ తడపల ఫార్వర్డ్? ఆపరేటింగ్ బేస్?(ఎఫ్?వోబీ)ల దాకా సుమారు 10 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించేలా ఆ రాష్ట్రం సన్నాహాలు చేసింది.

**సాయుధ బలగాల నిఘా కింద**

రహదారుల నిర్మాణం కోసం గుట్టలను తొలచడం అతి కష్టంతో కూడుకున్న పని. వాటిని అవసరం మేరకు తొలుచుకుంటూ రోడ్లుగా మలుస్తున్నారు. మరో 800 మీటర్ల రహదారి నిర్మాణం పూర్తయితే ఇరు రాష్ట్రాల మధ్య రవాణాకు మార్గం సుగమం అవుతుంది. దండకారణ్యంలో కార్మికుల రక్షణ కోసం పామునూరు, మురుమూరు, తడప ప్రాంతాల్లో అధికారులు ఎఫ్?వోబీలను సిద్ధం చేశారు. ఆ సాయుధ బలగాల సమక్షంలోనే ప్రగతి పథాలను ముందుకు సాగిస్తున్నారు.

**ఎకో టూరిజం కోసం ప్రణాళికలు**

కర్రెగుట్టల్లో కనుచూపు మేర పచ్చదనం, చుట్టూతా కొండలు, గలగలమని పారే సెలయేర్లు, పక్షుల సవ్వడులు, అటవీ జంతువుల సంచారంతో ఈ సోయగాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి! వాజేడు మండలంలోనే తెలంగాణ నయాగారా పిలిచే బొగత జలపాతం ఉంటుంది. సుమారు 700 అడుగుల ఎత్తు నుంచి దూకే ముత్యంధార జలపాతం కూడా ఈ మండలంలోనే ఉంది. ప్రకృతి రమణీయతకు మారుపేరైన ఈ ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటకం (ఎకో టూరిజం)గా రూపొందించాలని అటవీశాఖ భావిస్తోంది.

ఈ కార్యాచరణలో భాగంగా కర్రెగుట్టల్లోని జలాశయమైన గుండ్లవాగు పైభాగాన వాచ్? టవర్? నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. పర్యాటకులు బస చేసేందుకు అవసరం మేరకు మరి కొన్ని చోట్ల గుడారాలు(టెంట్) ఏర్పాట్ల కోసం కూడా ప్రణాళికలు రూపొందించారు.

**అటవీ జంతువులకు ఆలవాలం**

కర్రెగుట్టల ప్రాంతం భౌగోళికంగా ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు మండలాలు, ఛత్తీస్?గఢ్? రాష్ట్రం బీజాపూర్? జిల్లాలోని పూజారికాంకేర్? పరిధిలో ఉన్న సుమారు 700 ఎకరాల వైశాల్యంతో ఈ అటవీ విస్తరించి ఉంది. ఛత్తీస్?గఢ్?, మహారాష్ట్రలోని నేషనల్? పార్క్?లు? కూడా కొంత మేరకు ఈ ప్రాంతలో విలీనమై ఉంటాయి. ఈ అభయారణ్యం వన్య ప్రాణులకు ఆశ్రయం కల్పిస్తుడటంతో వాటి సంచారం ఎక్కువగా ఉంటుంది.

ఇటీవల కర్రెగుట్టల్లో చిరుత సంచరిస్తున్నట్లు వెలుగులోకి రాగా, రెండేళ్ల కిందట పెద్దపులి సైతం ఈ అభయారణ్యంలో అడుగుపెట్టిందని అటవీ శాఖ వివరించింది. ప్రస్తుతం వందల సంఖ్యలో అడవి జంతువులు ఆశ్రయముంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

# గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న సిబ్బందికి ఘన సన్మానం

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు, శాఖకు విశిష్ట సేవలందించిన ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీమతి సైదమ్మ మరియు కానిస్టేబుల్ శ్రీ సతీష్ నాయుడు బదిలీపై వెళ్తున్న సందర్భంగా గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో వీరికి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, సైదమ్మ మరియు సతీష్ నాయుడు తమ విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం మరియు ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా తమ సేవలను ఇదే నిబద్ధతతో కొనసాగించి మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి పోలీస్ సిబ్బంది వారిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సహోద్యోగులు వారి సేవలను స్మరించుకుంటూ భావోద్వేగంగా వీడ్కోలు పలికారు

# షేక్ వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

- బిఆర్ఎస్ నాయకులుపిల్లుట్ల రఘు



**గరిడేపల్లి సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలం పరిధిలో ఉన్నఅబ్బిరెడ్డి గూడెం గ్రామం లో షేక్ వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు నిరుపేద కుటుంబాలకు ఒక అన్నలా అండగా నిలుస్తూ, తన ఉదారతను చాటుకోవడం నిజంగా అభినందనీయం.

?షేక్ లాలు కుమార్తె వివాహానికి స్వయంగా హాజరై, పట్టు చీర పట్టు పంచ వెండి మెట్టెలు మరియు ఆ కుటుంబానికి ?5,000 నగదు సహాయాన్ని అందించి పెద్ద దిక్కుగా నిలవడం వారి సేవా నిరతికి నిదర్శనం. నిరుపేద కుటుంబాలలో ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇలాంటి సహాయం అందించడం ఆ కుటుంబాలకు కొండంత అండగా మారుతుంది. అని అన్నారు

# పాల్వంచలో 4.48 కిలోల గంజాయి పట్టివేత



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 05,**
కేశవాపురం సమీపంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో రెండు ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్న 4.480 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఈఎస్ కే. తిరుపతి ఆదేశాల మేరకు ఎస్ఐ సి. హెచ్. శ్రీహరి రావు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో రెండు కెటిఎమ్ డ్యూక్ బైక్‌లలో గంజాయి లభ్యమైంది. కర్నూలు జిల్లాకు చెందిన ఇద్దరు, ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తుండగా పట్టుబడిన నిందితుల వద్ద నుంచి 4.480 కిలోల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వస్తువుల మొత్తం విలువ సుమారు రూ. 4.60 లక్షలుగా అధికారులు తెలిపారు.

హెడ్ కానిస్టేబుళ్లు ఖలీల్ అహ్మద్, జమాల్ షరీఫ్, కానిస్టేబుళ్లు శివకుమార్, నాగరాజు, ప్రసన్నకుమార్, ఉపేందర్ తనిఖీల్లో పాల్గొన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉన్నవారు టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 2523కు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామంజిగౌడ్



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదామని జిల్లా సర్పంచుల ఫోరంఅధ్యక్షులు రాయినిగూడెం సర్పంచ్ గుండు రామంజి గౌడ్ అన్నారు గ్రామపంచాయతీ కార్యాలయంలో జిల్లా ప్రజలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని అన్నారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సునీత వార్డు మెంబర్లు గుండు లక్ష్మి గురవయ్య అమరవర తిమోతి రాజు రచ మల్ల శ్రీకాంత్ గుండు నరసింహ కంపాటి రాజు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలం మండలంలో ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలకు దరఖాస్తులు ఆహ్వానం..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 05,** తెలంగాణ ప్రభుత్వము ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 2026 – 27 విద్యా సంవత్సరానికి భద్రాచలం మండలంలో ఒక ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించనున్నట్లు మండల విద్యాధికారి తోటమల్ల రమ తెలిపారు. భద్రాచలం లోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల తాతగుడి సెంటర్ నందు ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత విద్యార్హత కలిగి ఉండాలని, ఆయా పోస్టుకు కనీసం ఏడో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపిక మొదట హ్యాబిటేషన్, అనంతరము గ్రామపంచాయతీ, మండలము, మరియు జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తు లను 08 జూన్ 2026 తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని దరఖాస్తులతో పాటు సంబంధిత ధ్రువ పత్రాలను, (విద్యా అర్హతలు, నివాస ధ్రువీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్ జత చేసి ) మండల విద్యా వనరుల కేంద్రము, భద్రాచలం నందు సమర్పించాలని కోరారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా కలెక్టర్ అంకిత్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూన్ 05,** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ వి. కే. సి. ఏం ప్రాంతంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్ తదితరులు కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లబ్ధిదారులకు నాణ్యమైన పోషకాహారమే లక్ష్యం

- ఆహార భద్రత ప్రమాణాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దృష్టి
- మంత్రి సీతక్క ఆదేశాలతో జూన్ 7న రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ



**సి కె న్యూస్ ప్రతినిది హైదరాబాద్:**అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే పోషకాహార సేవలను మరింత నాణ్యంగా, సురక్షితంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అంగన్వాడీ సేవల బలోపేతం, ఆహార భద్రత ప్రమాణాల కచ్చితమైన అమలుపై మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క నిరంతరం ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ఆహారం నాణ్యత, పరిశుభ్రత, నిల్వ విధానాలు, పంపిణీ వ్యవస్థ తదితర అంశాలపై మంత్రి సీతక్క స్వయంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులతో తరచూ వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ సమీక్షలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఆహార భద్రతపై అంగన్వాడీ సిబ్బందికి మరింత అవగాహన కల్పించేందుకు ఈ ఆదివారం నాడు (జూన్ 7) వరల్డ్ ఫుడ్ సేఫ్టీ డే ను పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ శిక్షణలో అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార పదార్థాల సేకరణ, నిల్వ, వంట ప్రక్రియ, పరిశుభ్రత ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ, లబ్ధిదారులకు సురక్షితమైన పోషకాహారం అందించే విధానాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నారు.

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం కోసం జిల్లాల వారీగా ఫుడ్ సేఫ్టీ అధికారులను మాస్టర్ ట్రైనర్లుగా నియమించారు. వారు అంగన్వాడీ సిబ్బందికి ఆహార భద్రత, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలపై ప్రత్యక్ష శిక్షణ అందించనున్నారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం శిక్షణ ఇస్తారు.

అంగన్వాడీ కేంద్రాలు భవిష్యత్ తరాల ఆరోగ్యానికి పునాది. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే ప్రతి ఆహార పదార్థం నాణ్యంగా, సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. వరల్డ్ ఫుడ్ సేఫ్టీ డే స్ఫూర్తితో ఆహార భద్రత ప్రమాణాలను మరింత పటిష్ఠం చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని మంత్రి సీతక్క ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అంగన్వాడీ వ్యవస్థ ద్వారా అందించే సేవల నాణ్యతను మరింత పెంచడం, పోషకాహార లోపాలను తగ్గించడం, లబ్ధిదారుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఆహార భద్రత ప్రమాణాలను పూర్తిస్థాయిలో అమలు చేసేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత సర్పంచ్ కొమ్ము ప్రభు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలో తమ్మినేనిపాలెం గ్రామంలో నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ కొమ్ము ప్రభు మొక్కలు నాటివారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత చేయి చేయి కలిపి ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం అన్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి శశికళా వార్డ్ మెంబర్ షేక్ మీరాసాహెబ్ బాబు అదిలక్ష్మి వెంకటరావు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ ప్రమాణ స్వీకారం

- మత్స్య సహకార సంఘం చైర్మన్ బాణోతు సైదులు నాయక్



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలోని తాళ్ళమల్కాపురం గ్రామంలో గురువారం జరిగిన మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన బాణోతు సైదులు నాయక్ ను ఏకగ్రీవంగా మత్స్య శాఖ సహకార సంఘం చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికల అధికారి యమ్. అమరెందర్ ఆధ్వర్యంలో శు క్రవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం. అంజన్ రెడ్డి,మాజీ జడ్పిటీసీ పెండెం.శ్రీనివాస్ హాజరు అయ్యారు ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ బాణోతు. సైదులు నాయక్ మాట్లాడుతూ తన గెలుపులు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞత తెలియజేస్తూ తన యొక్క పదవి బాధ్యతలను నిబద్ధతతో గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం. అంజన్ రెడ్డి,మాజీ జడ్పిటీసీ పెండెం.శ్రీనివాస్, తాళ్ళమల్కాపురం గ్రామ సర్పంచ్ కర్రీ మహేష్,మాజీ సర్పంచ్ బాణోతు. ఉషావెంకటేశ్వర్లు వి.టి నాయక్,ఎంపిటిసి బాణోతు. రాములు నాయక్,రాతికింది. అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టికూటి. వెంకటనర్సయ్య,బాణోతు. సైదులు నాయక్,మాజీ ఎంపిటిసి బాణోతు. రాములు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,భంగ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ కి, ఉపాధ్యాయుల వినతి పత్రం,




**జూన్ 05 (సి కే న్యూస్) చేగుంట:**మెదక్ జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాల నిర్వహణ కొరకు భవనం మంజూరు చేయాలని మెదక్ పట్టణం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ని కలిసి వినతిపత్రం సమర్పించిన తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాల సిద్దు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్. ఈ సందర్భంగా తపస్ నాయకులు ఎంపీ తో మాట్లాడుతూ

మెదక్ జిల్లా ఉపాధ్యాయులకు వివిధ రకాల శిక్షణ తరగతులు నిర్వహించడానికి సొంత భవనం లేకపోవడంతో వివిధ పాఠశాలలో ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ తరగతులు నిర్వహించడానికి ప్రత్యేక భవనం ఏర్పాటు చేయాలని ఎంపీ గారిని తపస్ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ర్యావ శ్రీధర్ రెడ్డి,అల్లం ఆంజనేయులు,జిల్లా కార్యవర్గ సభ్యులు మార్గం రాజు,కిషన్ పవర్, పాము సతీష్, మెదక్,హవేలి ఘనపూర్, కొల్చారాం, కౌడిపల్లి మండలాల అధ్యక్షులు మెరుగు నరేందర్, తుందేన భిక్షపతి, అచ్చనపల్లి లక్ష్మీనారాయణ, దాసు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు,

## సిపిఐ ప్రజాపోరాటాలు, కూనంనేని ప్రగతికి ఆకర్షితులై భారీగా చేరికలు...

- పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచే ఏకైక పార్టీ సిపిఐ...
- ప్రజలకు సేవలు అందిస్తూ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలి...
- అంబేద్కర్ నగర్ సమగ్ర అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నాం...
- రాబోయే రోజుల్లో ఎర్రజెండా నీడన మరింత ఉధృతంగా ప్రజా ఉద్యమాలు...
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 05,** చుంచుపల్లి మండలం, అంబెద్కర్ నగర్'కు చెందిన 15 కుటుంబాలు సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలకు సేవలు అందిస్తూ గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలి వారికి పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో పోతురాజు శ్రీను, మధు, ఎం. పుల్లయ్య, ఇనుగంటి రాజు, మహేష్, సారయ్య, భాస్కర్, పరిశుద్ధ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, జగదంబ, మేఘనాథ్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు యూనిఫామ్ అందజేసిన సర్పంచ్ కొమ్ము ప్రభు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తిమ్మినేనిపాలెం గ్రామ పంచాయతీ సిబ్బందికి యూనిఫామ్స్ పంపిణి చేసిన సర్పంచ్ కొమ్ము ప్రభు పంచాయతీ కార్యదర్శి శశికళా వార్డ్ మెంబర్ షేక్ మీరాసాహెబ్ బాబు ఆదిలక్ష్మి పంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు

## జూన్ 08న మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో నేషనల్ అప్రెంటిస్ మేళా..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 05,** ఐటీఐ పూర్తి చేసిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జూన్ 8న మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వరరావు తెలిపారు.
హైదరాబాద్‌కు చెందిన పలు కంపెనీల ప్రతినిధులు హాజరై అప్రెంటిస్ అవకాశాలు కల్పించనున్నారు. అన్ని ట్రేడ్లలో ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు: 7981521746, 9989637594.


## చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో, ప్రపంచ పర్యావరణ దినోత్సవం:

- ప్రతిజ్ఞ చేసిన అధికారులు



**జూన్ 05 (సి కే న్యూస్) చేగుంట:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేగుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో శుక్రవారం పర్యావరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ చిన్నారెడ్డి, మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) ప్రకాష్ కార్యాలయ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణాన్ని, ప్రకృతిని జాగ్రత్తగా కాపాడుకుంటామని అందరూ కలిసి ఉమ్మడిగా పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ చిన్నారెడ్డి మాట్లాడుతూ.. మానవ మనుగడకు పర్యావరణ రక్షణ ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించేలా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు ఎంపీఓ ప్రకాష్, హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్, శ్వేత,కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నేరం రుజువై నిందితులకు శిక్ష.



**చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరు.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. 05.06.2026 న వలిగొండ పోలీస్ స్టేషన్, క్రైం నెం.55/2023, ఖ/ం 307, 353, 506 తీ/ష 34 ఖూజ మరియు సెక్షన్ 3 ౹ాణఖూ చట్టం కింద నమోదై, ౹ాజ. చీశీ.91/2023 గా రామన్నపేట గౌరవనీయ సహాయ సెషన్స్ న్యాయస్థానంలో విచారణలో ఉన్న కేసులో గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి జి. సభిత గారు తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితులైన ూ1: కళ్ళెం నరేష్, ం/శీ ధవాఖానా, వయస్సు 25 సంవత్సరాలు, వృత్తి ఫ్లవర్ డెకరేషన్, =/శీ వలిగొండ గ్రామం, ూ2: వేముల నర్సింగ్ రావు ఏ నర్సింహ, ం/శీ మరయ్య, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి రేడియం స్టిక్కర్ వర్క్‌షాప్, =/శీ పులిగిల్ల గ్రామం, ూ3: బల్లెపు కృష్ణస్వామి, ం/శీ సాయిలు, వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి ఫోటోగ్రాఫర్, =/శీ ఎస్సీ కాలనీ, వలిగొండ టౌన్ (ఎ-3)లను నేరం రుజువైనందున దోషులుగా నిర్ధారించి, ప్రతి నిందితునికి 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష (=అస్త్రశీతీశీబం ×ఎజూతీఅంశీఅఎవత్)తో పాటు రూ.11,000/- చొప్పున జరిమానా విధించారు. ఈ విధంగా ముగ్గురు నిందితులకు కలిపి రూ.33,000/- జరిమానా విధించబడింది. ఈ కేసులో ప్రభుత్వ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీమతి బి. వరలక్ష్మి గారు మరియు శ్రీమతి ఎస్. కృష్ణవేణి గారు సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కేసు దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన శ్రీ పి. ప్రభాకర్ గారు, ప్రస్తుతం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సీసీఎస్ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్, ప్రస్తుత వలిగొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. యుగేందర్ గారు, లైజన్ ఆఫీసర్ ఔూజ-4579 శ్రీమతి పి. అశ్విని గారు మరియు జఖూ ఏ. రామాచారి, పీసీ-3060ల సమన్వయంతో కేసు విజయవంతంగా రుజువై నిందితులకు శిక్ష పడినది. = వ స్త్ర ఛ తీ ‌స ం ౹ాఞూ, ఖుశ్రీఅస్త్రశీఅఖు౹ూా వారు తెలిపినారు.

## డెల్టా హైస్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

**మండల కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో ఈ స్కూలు ఉండడం అభినందనీయమం.**







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 5.** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన డెల్టా హైస్కూల్ భవనాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. వలిగొండ నుండి భువనగిరి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఈ డెల్టా పాఠశాల భవనాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించారు.పాఠశాలకు సంబంధించిన ఇతర వివరాలు:సౌకర్యాలు 1500 చదరపు గజాల విస్తీర్ణంలో,20 తరగతి గదులు,డిజిటల్ క్లాసులు,పూర్తి ఏసీ వసతి మరియు సీసీ కెమెరాల సీసీటీవీ పర్యవేక్షణతో ఈ భవనాన్ని ఏర్పాటు చేశారు.ఈ పాఠశాల గత 15 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను డాక్టర్లు,ఇంజనీర్లుగా తీర్చిదిద్దుతూ ఉత్తమ ఫలితాలను డెల్టా స్కూలు పాఠశాల యజమాన్యం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్ ఉపసర్పంచ్ మల్గ మాధవి వెంకటేశం మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు పాఠశాల కరస్పాండెంట్ పబ్బు శ్రీధర్ గౌడ్ ప్రిన్సిపాల్ వెంకటేష్ నాయకులు పాశం సత్తిరెడ్డి,తుమ్మల యుగేందర్ రెడ్డి,పోలేపాక జానకిరాములు,గరిసె రవి,బత్తిని లింగయ్య,సహదేవ, జక్కజంగారెడ్డి పలుసం సతీష్ పబ్బు సురేందర్ బద్దం సంజీవరెడ్డి,పలుసం సతీష్,బండారు నరసింహారెడ్డి,కనకచారి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు జర్నలిస్టులు కలిసి స్కూలు వ్యవస్థాపకులు పబ్బు దయాకర్ ను శాలువాతో సన్మానం చేసినారు.

## ఉదారపు. వెంకటాద్రి గారికి నివాళి అర్పించిన జిల్లా మరియు చింతకాని మండల ఉపాధ్యాయ సంఘ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండల యూటీఎఫ్ నాయకులు శ్రీ ఉదారపు నాగేశ్వరరావు తండ్రి ఉదారపు వెంకటాద్రి గారి యొక్క దశదిన కార్యక్రమంలోలి జిల్లా, మండల వివిధ ఉపాధ్యాయ సంఘ బాధ్యులు , అధికారులు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సలాధి రామారావు, డిసిఇబి సెక్రటరీ కనపర్తి వెంకటేశ్వర్లు , మరియు టీఎస్ యుటిఎఫ్ జిల్లా బాధ్యులు రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, పినపాక సురేష్, సామినేని నాగేశ్వరరావు, తోటకూరి శ్రీనివాసరావు, కిలారి సురేష్, అనిల్, రాజయ్య, పడిగల వెంకటేశ్వర్లు, ప్రసాదు, కంచుమర్తి పుల్లయ్య, కరీముల్లా, హరిక్రిష్ణ,టి.వెంకటేశ్వరావు, బోనకల్ మండల బాధ్యులు రామకృష్ణ, రంగారావు.... మరియు పిఆర్టియు బాధ్యులు కృష్ణమోహన్, ప్రభాకర్ రెడ్డి విజయభాస్కర్, అంబటి శాంతయ్య , మర్రి ప్రకాష్ తదితరులు మరియు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పందిళ్లపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం... చింతకాని 10వ వార్డు సభ్యుడు మాతంగి నాగరాజు మృతి





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని పందిళ్లపల్లి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చింతకాని గ్రామపంచాయతీ 10వ వార్డు సభ్యుడు మాతంగి నాగరాజు మృతి చెందారు. ఖమ్మం నుంచి చింతకాని వైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

ప్రమాదంలో నాగరాజు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా, ఆయనతో పాటు బైక్‌పై ప్రయాణిస్తున్న మహేంద్రకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన మహేంద్రను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఘటనను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మాతంగి నాగరాజు మృతి వార్త తెలిసిన వెంటనే చింతకాని గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆయన మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు మేరకు వేగంగా జరుగుతున్న రోడ్డు పనులు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం నేరడ గ్రామ నుంచి లచ్చగూడెం స్టేడియం వయా రాఘవపురం లింక్ రోడ్డు వరకు బీటీ రోడ్డు జంగిల్ పనులు జరుగుతున్నాయి పరిశీలించిన సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు మాట్లాడుతూ కొన్ని ఏళ్ల క్రిందట నుంచి ఇది డొంక రోడ్లుగా ఉన్నయి ఇప్పుడు మధిర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సుమారు ఐదు కోట్ల 60లక్షలతో ఈ రోడ్డు మంజూరు చేయించినారు నేరడ గ్రామ ప్రజలు చిరకాల వాంఛ నెరవేరబోతున్న సందర్భంగా మల్లు భట్టి విక్రమార్కకు గ్రామ ప్రజలు తరఫున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాం ఈ రోడ్డు వల్ల కోమట్లగూడెం పొద్దుటూరు గ్రామ ప్రజలు చాలా తక్కువ దూరంతో ఖమ్మం చేరుకోవచ్చు ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మట్టా రవి శంకరరావు సూపర్వైజర్ నాగేందర్ తదితరులు ఉన్నారులి



# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దామని గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు. పిలుపునిచ్చారు. శుక్రవారం పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పై తిర్లాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.తెలిపారు. . "ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి, మన ఇల్లు, ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న తిర్లాపురం అంగన్వాడి కేంద్రంలో ప్రతి ఒక్కరూ ఓ మొక్క నాటాలి ఈ సందర్భంగా తెలియపరిచారు. మన గ్రామంలో పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించి మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నాను" అని తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ఉమారాణి, అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం, అంగన్వాడి ఆర్గనైజర్, సత్యవతి, గోగుల నరసింహారావు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వానికి కాంగ్రెస్ నేతల కృతజ్ఞతలు





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని : మొక్కజొన్న రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతుల పక్షపాతిగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం చింతకాని మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా గోపి యాదవ్ మాట్లాడుతూ, చింతకాని మండలంలో సుమారు 6.50 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోళ్లు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. నాగులవంచ సొసైటీ ద్వారా 2.50 లక్షల క్వింటాళ్లు, చింతకాని సొసైటీ ద్వారా 4 లక్షల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేయగా, రైతులకు సుమారు రూ.150 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వివరించారు.మొక్కజొన్న రైతుల సంక్షేమం విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవని ఆయన పేర్కొన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో రైతులు తమ పంటలకు గిట్టుబాటు ధర కోసం ఆందోళనలు చేస్తున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం మాత్రం రైతు పండించిన ప్రతి గింజకు విలువ దక్కేలా కొనుగోళ్లు నిర్వహించిందన్నారు.వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతు బాగుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి అధికంగా వచ్చిన నేపథ్యంలో మార్కెట్ ధరలు పడిపోయే పరిస్థితి ఉన్నప్పటికీ, రైతులు నష్టపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు.రైతుబంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలతో పాటు పంట కొనుగోళ్లలోనూ రైతులకు పూర్తి రక్షణ కల్పిస్తున్న ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని గోపి యాదవ్ అన్నారు. పంటకు ముందు పెట్టుబడి సహాయం, సాగుకు అవసరమైన విద్యుత్, నీటి సౌకర్యాలు, పంట అనంతరం గిట్టుబాటు ధరతో కొనుగోలు వంటి సమగ్ర రైతు సంక్షేమ విధానాలతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొప్పుల గోవిందరావు, అబ్దుల్ నబీ, నన్నాక శ్రీనివాసరావు, చింతకాని సొసైటీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున, ఎస్కే కాసిం, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచమూర్తి రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, సేవాదళ్ అధ్యక్షుడు పరసగాని సతీష్, సర్పంచులు లోయ ఉపేందర్, ఆవుల నాగేశ్వరరావు, వంగూరి రమేష్, అంబటి శరత్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వనం చెన్నప్ప, కంచం కోటేశ్వరావు, పగడాల రాధాకృష్ణ నాయుడు, బొల్లికొండ రామారావు, మరీదు రామకృష్ణ, తాళ్లూరి రమేష్, కర్రి వెంకటేశ్వర్లు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గ దర్శకులుగా వ్యవహరించాలి.




జిల్లా కలెక్టర్ అంకిత్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూన్ 05,జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల అమలు, ఉపాధి కల్పన కార్యక్రమాల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గదర్శకులుగా వ్యవహరించాలని సూచించారు. యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన సలహాలు, సహాయ సహకారాలు అందించి కొత్త పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం కల్పించాలని అన్నారు. పరిశ్రమల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి కోసం వైటీసీ, పాలిటెక్నిక్ మరియు ఇతర సాంకేతిక విద్యా కోర్సులపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నూతన కోర్సుల వివరాలతో కూడిన కరపత్రాలను అందుబాటులో ఉంచి విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు.

సమావేశంలో భాగంగా టీజీఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. మొత్తం 50 దరఖాస్తులు అందగా, వాటిలో 39 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఒక దరఖాస్తు తిరస్కరించగా, మిగిలిన దరఖాస్తులు వివిధ దశల్లో పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల సేవా రంగ సంస్థలకు పెట్టుబడి రాయితీ పథకం అమలు, దరఖాస్తుల స్థితిగతులపై కూడా చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల (మీఎస్ఎంఈ/ఎంఎస్ఎంఈ) స్థాపనకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్లస్టర్ అభివృద్ధి, స్థానిక వనరుల ఆధారిత పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాల పురోగతిపై కూడా సమీక్ష నిర్వహించారు. యువతకు మరింత ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉద్యోగ మేళాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు.

పరిశ్రమల సంఖ్యను పెంచి జిల్లాను పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు.

సమావేశంలో డేవిడ్ రాజు ఏపీఓ జనరల్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఎల్ డి ఎం రామిరెడ్డి, మెప్మా పీడీ రాజేష్, జిల్లా క్రీడా శాఖ అధికారి పరంగామ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రోడ్ సైడ్ డ్రైనేజీలో చెత్తాచెదారం ముళ్ళకంపను తొలగించిన గ్రామపంచాయతీ సిబ్బంది



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలో ప్రొద్దుటూరు గ్రామంలోని పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా తూటికుంట్ల పోయే రోడ్లో సైడ్ డ్రెయిన్ లో రోడ్డు వెంబటి పేరుకుపోయిన ముళ్ళకంపను చెత్తాచెదారాన్ని ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ గుర్రం చిట్టి గ్రామ పెద్దలు పెంట్యాల పుల్లయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించడం జరిగింది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# చేగుంటలో ఇండోర్ బాడ్మింటన్ స్టేడియం స్థలం కేటాయించాలనీ,

- మెదక్ ఎమ్మెల్యే రోహిత్
- చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు, వినతి

జూన్ 05 (సీ కే న్యూస్) చేగుంట చేగుంట మండల కేంద్రంలో ఇండోర్ షటిల్ బాడ్మింటన్ స్టేడియం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేలా సహకరించాలని కోరుతూ చేగుంట బాడ్మింటన్ క్లబ్ ప్రెసిడెంట్ విష్ణు.. మెదక్ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మైనంపల్లి రోహిత్ రావు ను, అలాగే దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. చేగుంటలోని అంబేద్కర్ విగ్రహం వెనుక భాగంలో ఉన్న సింగరాపుకుంటలోని 8 గుంటల స్థలాన్ని బాడ్మింటన్ స్టేడియం నిర్మాణానికి కేటాయించేలా గ్రామపంచాయతీ ద్వారా తీర్మానం చేయించడంలో ప్రజాప్రతినిధుల సహాయం కావాలని ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రోహిత్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి లు .. చేగుంట క్రీడాకారుల ప్రయోజనాల దృష్ట్యా స్టేడియం ఏర్పాటుకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని స్థానిక



బాడ్మింటన్ క్లబ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు

# మాతాంగి నాగరాజు కి నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్...



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మధిర నియోజకవర్గం చింతకాని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాతంగి నాగరాజు తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు..ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వారి భౌతిక కాయాన్ని సందర్శించి, పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్,మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు, నన్నక శ్రీనివాసరావు,బందెల నాగార్జున,కొప్పుల గోవిందా రావు, సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, అబ్దుల్ నబీ, మదర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చెన్నప్ప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, అబ్దుల్ మజీద్,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

## గుడిసెవాసులకు జనగణన చేయాలి : సిపిఐ

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్, సి కే న్యూస్ అడ్రస్ ప్రూఫ్‌తో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తికి జనాభా లెక్కల్లో నమోదు అయ్యే హక్కు ఉందని, భారత రాజ్యాంగం ప్రకారం భారత పౌరులైన కుంట్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలో భూదాన భూముల్లో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలకు ప్రభుత్వ జనాభా గణనలో అవకాశం కల్పించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నాగోల్ సర్కిల్ కమిషనర్ సంపత్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలుగా కుంట్లూరు భూదాన భూమిలో గుడిసెలు వేసుకొని అక్కడే నివసిస్తున్న ప్రతి ఒక్కరికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణనలో స్వచ్ఛందంగా తమ వ్యక్తిగత వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో ఎందుకు నమోదు చేయరనే విషయాన్ని రాతపూర్వకంగా తెలియజేయాలని, లేదా దీనికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు ఏమైనా ఉంటే వెల్లడించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే వేలాది మంది ప్రజలతో కలిసి రోజువారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విషయంపై ఆలోచించి నిర్ణయం వెల్లడిస్తామని డిప్యూటీ కమిషనర్ సంపత్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

## అభివృద్ధితో పాటు పర్యావరణాన్ని కాపాడుకుందాం: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి..

రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సి కే న్యూస్ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రోజురోజుకు హైదరాబాద్ నగరం విస్తరిస్తున్న నేపథ్యంలో శివారులో ఉన్న ఇబ్రహీంపట్నం కూడా వేగంగా పట్టణీకరణకు గురవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఒకవైపు అభివృద్ధిని స్వాగతిస్తూనే, మరోవైపు పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మానవ మనుగడకు జీవనాధారమైన ప్రకృతిని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక్కొక్కరు ఒక మొక్క నాటడం, నీటిని ఆదా చేయడం, కాలుష్యాన్ని తగ్గించడం వంటి చిన్నచిన్న చర్యలే రేపటి తరాలకు సురక్షితమైన, స్వచ్ఛమైన భూమిని అందించగలవని తెలిపారు. కాలుష్య ఉద్గారాలను తగ్గించేందుకు విద్యుత్ వాహనాల వినియోగం, గ్రీన్ ఎనర్జీ దిశగా సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించడం, అర్బన్ పార్కులు మరియు చెరువుల పునరుద్ధరణ ద్వారా హైదరాబాద్‌ను నెట్-జీరో సిటీగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న వారందరికీ ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి



ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆత్మనిర్భర్ భారత్ ప్రచారాన్ని ఎద్దేవా చేసే నిరాశావాదులు గతంలో దేశాన్ని ఇతరులపై ఆధారపడేలా చేశారని మండిపడ్డారు. అలాగే, రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గత 12 ఏళ్లుగా కాంగ్రెస్? గందరగోళం, అనిశ్చితిని సృష్టిస్తూ అవకాశాల కోసం ప్రయత్నిస్తోందని, కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్? ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. శుక్రవారం గుజరాత్?లోని సూరత్?లో? పర్యటించిన మోదీ పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఈ మేరకు మాట్లాడారు. "ఇటీవల హిమాచల్‌లో కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. హిమాచల్?లో కాంగ్రెస్ దుష్పరిపాలనను ప్రజలు తిరస్కరించారు. అంతకుముందు, హరియాణాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. అలాగే పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశాన్ని పంపారు. అరాచకం మధ్య అవకాశాల కోసం వెతికే కాంగ్రెస్ రాజకీయాలు ఇక సాగవు." అలాగే కర్ణాటకలోని రాజకీయ పరిస్థితులపై ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్? ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, అందుకే ఆ పార్టీ అక్కడ తమ ముఖ్యమంత్రిని మార్చాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం దేశాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని మోదీ అన్నారు. అందుకే దేశ ప్రజలు బీజేపీపై, దాని అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసం ఉంచుతూ, పదేపదే బీజేపీని గెలిపిస్తున్నారని పేర్కొన్నారు. "నేను ఇటీవల ఐదు దేశాల్లో పర్యటించాను. అక్కడ కూడా చర్చంతా బంగాల్ గురించే. బంగాల్, అసోం, పుదుచ్చేరిల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ, ఎన్?డీఏలు భారీ మెజారిటీని సాధించాయి. ప్రజల మా ప్రభుత్వంపై నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపించారు" అని మోదీ పేర్కొన్నారు.

**ప్రపంచం సవాళ్లను భారత్ దీటుగా ఎదుర్కొంది!**

మరోవైపు, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సంక్షోభం గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ సరఫరా వ్యవస్థకు ఇంధన స్వయం సమృద్ధి ఎంత కీలకమో ప్రస్తుత ప్రపంచ సంక్షోభం చూపిస్తోందని మోదీ అన్నారు. అయితే, 2014 నుంచి దేశం తన సామర్థ్యాన్ని ఎలా పెంచుకుందో వివరించారు.

"ప్రపంచం సవాళ్ల దశ గుండా వెళుతోంది. ఈ దశాబ్దం ప్రపంచానికి విపత్తుల దశాబ్దంగా మారుతోందని నేను కొంతకాలం క్రితం చెప్పాను. మొదట, కోవిడ్ వల్ల భారీ సంక్షోభం ఏర్పడింది. ఆ తర్వాత పలుచోట్ల యుద్ధాలు చెలరేగాయి, తీవ్రమైన ఇంధన సంక్షోభం యావత్ ప్రపంచాన్ని అస్తవ్యస్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. గ్యాస్ సరఫరా గొలుసులు కుప్పకూలుతున్నాయి. అయితే, ఈ ప్రపంచవ్యాప్త ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, భారత్? స్థిరంగా, బలంగా నిల్చుంది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి చమురు, గ్యాస్ సరఫరాలను సమకూర్చుకున్నాం. మరోవైపు పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను చారిత్రాత్మక స్థాయికి పెంచాం. ఈ నిలకడకు దేశ ప్రజల సమష్టి సంకల్పమే కారణం. ప్రతికూలతను ఎదుర్కోవడం దేశం ఎప్పుడో అధిగమించింది. ఇక్కడి పౌరులు కలలు, సంకల్పంతో నిండి ఉన్నారు. అయితే, వారి సంకల్పాన్ని వాస్తవంగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశం సమష్టి సంకల్పం దృఢంగా ఉన్నప్పుడే అది ఏ లక్ష్యాన్నైనా సాధించగలదు" అని మోదీ స్పష్టం చేశారు.

# గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం



గిల్గిత్-బాల్టిస్థాన్ అసెంబ్లీకి సాధారణ ఎన్నికలు నిర్వహించాలని పాక్ నిర్ణయించడంపై భారత్? తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అది భారతదేశ భూభాగమని, దానిని పాక్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించిందని పేర్కొంది. పాక్ చేస్తున్న ఇటువంటి ప్రయత్నాలు తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలు, రాజకీయ అణచివేత, ఆర్థిక దోపిడీ, స్వేచ్ఛను హరించడం లాంటివి ఆ దేశ అంతర్లీన ప్రాథమిక సమస్యలను దాచలేవని భారత్ తేల్చిచెప్పింది.

"పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించిన భారత భూభాగమైన గిల్గిత్-బాల్టిస్థాన్‌లో జూన్ 7న సాధారణ ఎన్నికలు నిర్వహించాలని తలపెట్టింది. దీనిపై భారత ప్రభుత్వం పాకిస్థాన్?కు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది."

"1947లో జమ్మూకశ్మీర్ భారతదేశంలో పూర్తిగా, చట్టబద్ధంగా విలీనం అయ్యింది. దీనితో గిల్గిత్-బాల్టిస్థాన్‌తో సహా జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలన్నీ భారతదేశంలో అంతర్భాగం అయ్యాయి. ఇవి భారత్‌తో విడదీయలేని భాగాలు" అని ఎంఈఏ పునరుద్ఘాటించింది. పాకిస్థాన్ చట్టవిరుద్ధ ఆక్రమణలో ఉన్న ప్రాంతాల్లో భౌతిక మార్పులు తీసుకురావడానికి చేసే ప్రయత్నాలు అన్నింటినీ భారత్? వ్యతిరేకిస్తుందని స్పష్టం చేసింది. కనుక పాకిస్థాన్ ఆ ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది.

**అది సరైన నిర్ణయమే!**

సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ మరోసారి సమర్థించుకుంది. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపే వరకు ఈ ఒప్పందం సస్పెన్షన్?లోనే ఉంటుందని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్? మీడియా బ్రీఫింగ్?లో తెలిపారు. 2025 ఏప్రిల్?లో జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత 1960లో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని, ఇది ఇకపైనా కొనసాగుతుందని అన్నారు.

'26 మంది భారత పౌరుల ప్రాణాలు తీసినందుకు నిరసనగా, ఉగ్రవాద మౌలిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 2025 మే నెలలో భారత్? ఆపరేషన్? సిందూర్? పేరిట సైనిక చర్య ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే సింధు జలాల ఒప్పందాన్ని హోల్డ్?లో పెట్టాలనే నిర్ణయాన్ని భారత్ తీసుకుంది. సరిహద్దులో ఉగ్రవాద కార్యకలాపాలకు పాక్? ఇస్తున్న మద్దతును పూర్తిగా నిలిపివేసేవరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ చేయమని' ఆయన నొక్కి చెప్పారు. ఇక చీనాబ్?, బియాస్ నదులపై భారత్ నిర్మిస్తున్న జలవిద్యుత్ ప్రాజెక్టులపై పాక్ ఇటీవల చేసిన విమర్శలను రణధీర్ జైస్వాల్ తోసిపుచ్చారు. తుర్కియే విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, భారత్? అంతర్జాతీయ సంబంధాలు, చర్చలు దాని సొంత విదేశాంగ విధాన ప్రయోజనాల ఆధారంగా కొనసాగుతాయని జైస్వాల్? స్పష్టం చేశారు. ఇతర దేశాలు పాకిస్థాన్?తో సంబంధాలు కొనసాగించడంపై వస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి అత్యంత ప్రధానమైనది అని ఆయన అన్నారు. కాగా, సింధు జలాల ఒప్పందం నిలిపివేత ప్రత్యక్ష ప్రభావం జమ్మూకశ్మీర్?లోని రాంబన్ జిల్లాలో ఉన్న బగ్లిహార్ డ్యామ్? వద్ద స్పష్టంగా కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేసి ఏడాదికిపైగా గడుస్తున్నా, ఈ డ్యామ్ గేట్లు ఇంకా మూసే ఉన్నాయి. ఈ ప్రాంతంలో భారత్? నీటి నిర్వహణ, జలవిద్యుత్? వ్యూహంలో వచ్చిన మార్పులను ఇది ఎత్తి చూపుతోంది. కాగా ఈ ఒప్పందంపై జరుగుతున్న చట్టపరమైన వివాదాలను కూడా విదేశాంగ శాఖ ప్రస్తావించింది. మాగ్జిమమ్? పాండేజ్?, ఒప్పంద విరమణపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్? 2026 మే 15న ఇచ్చిన తీర్పును భారత్? తిరస్కరించింది. తాము ఆ కోర్టును ఎప్పుడూ గుర్తించలేదని, దాని విధానాలు, నిర్ణయాలు ఏవీ చెల్లవని తేల్చిచెప్పింది. ఈ విధంగా భారత్? తన కఠినమైన దౌత్య, వ్యూహాత్మక వైఖరిని స్పష్టం చేస్తోంది.

# భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి



ప్రముఖ టెక్నాలజీ కంపెనీ 'ఎయిర్‌ట్రంక్' భారతదేశంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం తెలిపారు. ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సీఈఓ రాబిన్? ఖుదాతో సమావేశమైన తర్వాత మోదీ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌లో 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లను అభివృద్ధి చేసే వ్యూహాన్ని, పెట్టుబడి ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.

"భారతదేశ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి అద్భుతమైన వేగంతో దూసుకుపోతోంది. ఎయిర్‌ట్రంక్ సంస్థ మన దేశంలో దాదాపు 30 బిలియన్ డాలర్లు (రూ.3 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. దీని ద్వారా 5 గిగా వాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్?ను అభివృద్ధి చేయనుంది. భారత్ డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టిన అతిపెద్ద పెట్టుబడుల్లో ఇది ఒకటి."

ఇలాంటి పెట్టుబడులు క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో ప్రపంచ కేంద్రంగా భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తాయని మోదీ అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఇవి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని, సప్లై చైన్‌కు మద్దతునిస్తాయని, ఆవిష్కరణల ఆధారిత వృద్ధిని వేగవంతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు, దీని ద్వారా ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తు ఎక్కువగా భారత్‌లోనే రూపుదిద్దుకుంటోందనే విషయం అవుతోందని అన్నారు.

**హైస్కేల్ డేటా సెంటర్**

ఎయిర్‌ట్రంక్ అనేది ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంతంలో క్లౌడ్, కంటెంట్, పెద్ద ఎంటర్‌ప్రైజ్ కస్టమర్ల కోసం ప్లాట్‌ఫారమ్‌లు సృష్టించే ఒక హైపర్‌స్కేల్ డేటా సెంటర్. ఈ సంస్థ సీఈఓ రాబిన్ ఖుదా మాట్లాడుతూ, 'భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ప్రధాని మోదీకి ఉన్న దూరదృష్టి, సాంకేతిక పెట్టుబడులకు ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానాల్లో ఒకటిగా ఇండియాను నిలబెట్టింది' అని అన్నారు. "గ్లోబల్ ఏఐ పవర్?హౌస్?గా ఎదగడానికి అవసరమైన ఆశయం, పరిధి, ప్రతిభ భారత్?కు ఉన్నాయి. ఈ విజన్?కు మద్దతుగా నిలవడానికి ఎయిర్?ట్రంక్? ఎంతో ఉత్సాహంగా ఉంది" అని ఆయన అన్నారు.

**భారత్‌లో అతిపెద్ద పెట్టుబడిదారు!**

భారతదేశంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారుల్లో ఒకటైన బ్లాక్?స్టోన్?, కెనడా పెన్షన్ ప్లాన్? ఇన్వెస్ట్?మెంట్? బోర్డుల మద్దతు ఎయిర్?ట్రంక్?కు ఉంది. ఎయిర్?ట్రంక్ తాజాగా ప్రకటించిన పెట్టుబడి, ప్రస్తుతం మన దేశం పరిశీలనలో ఉన్న అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాల కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది. ఇది క్లౌడ్?, ఏఐ రంగాల్లో మరింత వృద్ధికి తోడ్పడుతుంది. "భారత్‌లో డిజిటల్ మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని మరింత వృద్ధి చేసేందుకు వీలుగా 2030 నాటికి రూ.3 లక్షల కోట్లు కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టాలని ఎయిర్?ట్రంక్ యోచిస్తోంది. ఎయిర్?ట్రంక్ ప్రపంచ వృద్ధి వ్యూహంలో దీన్ని ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తోంది. అంతేకాదు కంపెనీకి చెందిన అత్యంత ప్రధానమైన దీర్ఘకాలిక పెట్టుబడి మార్కెట్లలో ఒకటిగా భారత్?ను చూస్తోంది" అని ఎయిర్?ట్రంక్ తన ప్రకటనలో తెలిపింది. ఈ కంపెనీ అనేక రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతిపాదిత అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తుంది. అలాగే దేశీయంగా ఉపాధిని, టెక్నాలజీ ఎకో సిస్టమ్‌ను వృద్ధిని పెంపొందిస్తుంది.

ఈ ఏడాది ఏప్రిల్‌లో లూమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను కొనుగోలు చేసి, ఎయిర్‌ట్రంక్ భారత్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. దీని ద్వారా ముంబయి, చెన్నై, హైదరాబాద్‌ల్లో 600 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్‌లు, క్యాంపస్?లు అభివృద్ధి చేస్తుంది, నిర్వహిస్తుంది కూడా. కాగా, 2015లో స్థాపించబడిన ఎయిర్‌ట్రంక్, 2017లో ఆస్ట్రేలియాలోనే మొదటి, అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్?ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత వేగంగా విస్తరించడంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంతంలో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ప్లాట్‌ఫారమ్‌లను విజయవంతంగా నిర్వహిస్తోంది.

## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

బంగాల్, త్రిపుర, బిహార్‌లలో అక్రమ వలసల కారణంగా జరుగుతున్న జనాభా మార్పులను కేంద్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో సహించబోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, భద్రతను కట్టుదిట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. శుక్రవారం త్రిపురలోని లంకాముర సరిహద్దు అవుట్‌పోస్ట్‌లో బీఎస్ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**'స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ చివరి దశలో ఉంది'**

సరిహద్దుల భద్రతను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్మార్ట్ బోర్డర్" ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని అమిత్ షా ప్రకటించారు. ఈ సరికొత్త విధానాన్ని దేశవ్యాప్తంగా మొదటగా ఏడు నుంచి ఎనిమిది ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్త భద్రతా వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికత, స్థానిక పరిపాలన, సరిహద్దు కాపలాదారులు ఉంటారని పేర్కొన్నారు. అయితే, సరిహద్దు ప్రాంతాలను సందర్శించి, చర్చలు జరపాలని కేంద్ర హోం కార్యదర్శిని, బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌ను కోరారు. సరిహద్దు ప్రాంతాల్లో చొరబాట్లను అడ్డుకోవడమే కాకుండా, ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి దేశం నుంచి బయటకు పంపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు షా గతంలోనే పేర్కొన్నారు.

**వికసిత్ భారత్ కోసం వాటిని నిర్మూలించాల్సిందే!**

మరోవైపు, బీఎస్?ఎఫ్? సిబ్బందిని ఉద్దేశించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని ప్రాంతాలను రక్షించే బాధ్యత బీఎస్?ఎఫ్?పై ఉందని షా పేర్కొన్నారు. ప్రతి సరిహద్దు దానికంటూ ఓ ప్రత్యేకమైన సవాళ్లను కలిగి ఉంటుందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఉంటే, మరికొన్నింటిలో మానవ అక్రమ రవాణా సమస్యలు ఉంటాయని చెప్పారు. కొన్ని ప్రాంతాలు ఆయుధాల అక్రమ రవాణాను, మరికొన్నింటిలో మాదకద్రవ్యాలు, నకిలీ కరెన్సీ రవాణా కోసం డ్రోన్‌లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. అయితే, 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా? మార్చాలంటే వాటిని నిర్మూలించాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. ఈ విషయంలో బీఎస్?ఎఫ్? తమవంతు కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**'దేశ శ్రేయస్సు కోసం గురూజీ ఎంతో కృషి చేశారు'**

ఇదిలా ఉండగా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్?ఎస్?ఎస్?) రెండో సరసంఘచాలక్ అయిన గురూజీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను అమిత్? షా గుర్తుచేసుకున్నారు. "మీలో చాలా తక్కువ మంది మాత్రమే గురూజీ పేరు విని ఉంటారు. అయితే, గొప్ప పనులు సాధించినప్పటికీ, కీర్తి లేదా గుర్తింపును కోరుకోని వ్యక్తులు కొందరు ఉంటారు. పూజ్యనీయ గురూజీ అటువంటి వ్యక్తుల్లో ఒకరు. తన జీవితమంతా అపారమైన సహనం, అచంచలమైన అంకితభావం, భారతమాత పట్ల భక్తితో మెలిగారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అంకితభావం కలిగిన కార్యకర్తలను తయారు చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారు. దేశ శ్రేయస్సు, భద్రత, విద్య, ఆరోగ్యం పట్ల నిబద్ధత కలిగి ఉండి, దేశ సంస్కృతి, చరిత్ర, భాషల పట్ల గర్వపడే వ్యక్తులను ఆయన తీర్చిదిద్దారు. అలాగే ఆర్?ఎస్?ఎస్?ను తీర్చిదిద్దడంలో, దానికి సంస్థాగత రూపాన్ని ఇవ్వడంలో ఆయన కీలక పాత్ర పోషించారు" అని షా పేర్కొన్నారు. ఇక, పర్యావరణ దినోత్సవ సందర్భంగా బీఎస్?ఎఫ్? సిబ్బందితో కలిసి మొక్కలు నాటి కాసేపు వారితో ముచ్చటించారు. చెట్లను నాటే కార్యక్రమంలో భద్రతా దళాలు చూపిన చొరవను షా ప్రశంసించారు. అయితే, ఇది మన సహజ అలవాటుగా మారాలని, అది మన మనుగడకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

## పారిశ్రామిక వ్యర్థాలతో రోడ్ల నిర్మాణం



నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) దేశవ్యాప్తంగా ఆధునిక రహదారి నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో గ్రీన్ హైవేల నిర్మాణానికి వినూత్న చర్యలు చేపట్టింది. రోడ్డు నిర్మాణం కోసం ఫ్లై యాష్ లేదా పారిశ్రామిక వ్యర్థాలను వినియోగి స్తోంది. మరో వైపు వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేస్తోంది. జంతువుల కోసం జల వనరుల ఏర్పాటు, వాటి నివాసానికి ఆవరణలు ఏర్పాటు చేస్తోంది. ఈ విధంగా అభివృద్ధి-ప్రకృతి మధ్య సమతుల్యతను సాధించేందుకు ఎంతో కృషి చేస్తోంది.

**ఫ్లై యాష్‌తో రహదారి నిర్మాణం**

థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌ను రహదారి నిర్మాణంలో విరివిగా ఉపయోగిస్తున్నారు. దీనివల్ల రోడ్డు దృఢంగా ఉండటమే కాకుండా, పర్యావరణ కాలుష్యం, ఖర్చులు తగ్గుతాయాని నిపుణులు చెబుతున్నారు. దాంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఛత్తీస్‌గఢ్‌లోని వివిధ ప్రాజెక్టుల్లో 21.7 మిలియన్ మెట్రిక్ టన్నుల (2.17 కోట్ల మెట్రిక్ టన్నుల) ఫ్లై యాష్‌ను వినియోగించగా, 2025-26 నాటికి ఈ సంఖ్య 6.2 మిలియన్ మెట్రిక్ టన్నులను (62 లక్షల మెట్రిక్ టన్నులు) దాటింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27), రహదారి నిర్మాణంలో ఇప్పటికే సుమారు 2 మిలియన్ మెట్రిక్ టన్నుల (20 లక్షల మెట్రిక్ టన్నుల) ఫ్లై యాష్‌ను వినియోగించారు. అదనంగా, ఉక్కు పరిశ్రమ స్లాగ్ (వ్యర్థాలు), పాత టైర్ల నుంచి లభించే రబ్బరు, బయో-బిటుమెన్ వంటి ప్రత్యామ్నాయ పదార్థాలను వినియోగిస్తున్నారు. 2024-25లో 30,477 మెట్రిక్ టన్నులు, 2025-26లో 2,691 మెట్రిక్ టన్నుల పునర్వినియోగ పదార్థాలను (రీసైకిల్డ్) ఉపయోగించడం ద్వారా 'గ్రీన్ హైవేల' నిర్మాణాన్ని మరింత ముందుకు తీసుకెళు తున్నారు.

**జల సంరక్షణకు ప్రాధాన్యం**

ఎన్‌హెచ్‌ఏఐ రోడ్ల నిర్మాణంతో పాటు, జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపుపై కూడా ప్రత్యేక చర్యలు చేపడుతోంది. జాతీయ రహదారుల వెంట 13 'అమృత్ సరోవరాలు' (జల వనరులు) నిర్మించింది. వర్షపు నీటి సేకరణను ప్రోత్సహించేందుకు ఒక సంవత్సరంలోనే నీటి సేకరణ గుంతల సంఖ్యను 14 నుంచి 105కు పెంచింది. నిర్మాణ పనుల సమయంలో మొక్కలకు నీళ్లు పోయడానికి తాగునీటిని వినియోగించకుండా, మురుగునీటి శుద్ధి కేంద్రాల(ఎస్‌టీపీలు) నుంచి సేకరించిన 323 కిలోలీటర్ల శుద్ధి చేసిన నీటిని వినియోగించారు.

**వన్యప్రాణుల రక్షణకు ఆధునిక సొరంగం**

ఛత్తీస్‌గఢ్‌లోని సీతానది-ఉదంతి అభయారణ్య ప్రాంతంలో సుమారు 3 కిలోమీటర్ల పొడవున అత్యాధునిక సొరంగాన్ని ఎన్?హెచ్?ఏఐ నిర్మిస్తోంది. దీని ద్వారా వాహనాల రాకపోకలు భూగర్భ మార్గంలోకి మళ్లుతాయి. తద్వారా వాహనాలు వన్యప్రాణుల సహజ ఆవాసాల వైపు వెళ్లడం తగ్గుతుంది. అలాగే శబ్ద కాలుష్యం వల్ల వన్యప్రాణులు, పక్షులు ఇబ్బందులు పడకుండా ఎన్?హెచ్?ఏఐ శబ్దాన్ని నియంత్రించే పరికరాలను ఏర్పాటు చేసింది. అదనంగా చెట్లపై నివసించే జంతువుల కోసం 'మంకీ కానోపీలు' ఏర్పాటు చేస్తోంది. అంతే కాకుండా ఏనుగులు, ఇతర వన్యప్రాణుల సంచారాన్ని సులభతరం చేయడానికి ఏనుగుల మార్గాలు, జంతువుల అండర్‌పాస్‌లు అభివృద్ధి చేయనుంది.

**తేనెటీగల కారిడార్లు, ఔషధ పార్కుల ఏర్పాటు**

రహదారుల పక్కన "తేనెటీగల కారిడార్లను" అభివృద్ధి చేసే ప్రణాళికపై ఎన్?హెచ్?ఏఐ పనిచేస్తోంది. ఈ చొరవ తేనెటీగల సంఖ్యను పెంచడం, రైతుల పంటలలో సహజ పరాగ సంపర్కాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల దిగుబడి పెరిగే అవకాశం కూడా ఉంది. అంతేకాకుండా, ఖాళీగా, బీడుగా ఉన్న భూములలో ఔషధ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. వీటిలో వేప, తులసి, కలబంద, ఉసిరి వంటి ఔషధ మొక్కలను నాటుతారు. "ఏక్ పెడ్ మా కే నామ్ 2.0" (తల్లి పేరు మీద ఒక చెట్టు 2.0) ప్రచారం కింద, గత సంవత్సరం ఛత్తీస్‌గఢ్‌లో జాతీయ రహదారుల వెంట, రోడ్డు డివైడర్లపై 250,000 పైగా మొక్కలు నాటారు. ఈ చొరవ హరిత రహదారుల అభివృద్ధికి కొత్త ఊపునిచ్చింది.


## సంపాదకీయం

# మళ్లీ.. సుంకాల వల!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలన మరోసారి భారత్‌పై సుంకాల భారం మోపే దిశగా అడుగులేస్తోంది. బలవంతపు శ్రమతో తయారైన వస్తువుల దిగుమతులను నిరోధించడంలో ఆ దేశాలు విఫలమయ్యాయని ఆరోపిస్తూ -అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం 60 దేశాలపై సెక్షన్ 301 విచారణలు ప్రారంభించింది. ఈ విచారణల ఫలితమే.. భారత్ సహా 54 దేశాలపై 12.5 శాతం అదనపు సుంకాన్ని విధించాలన్న ప్రతిపాదన. కెనడా, మెక్సికో, యూరోపియన్ యూనియన్‌వంటి దేశాలు బలవంతపు శ్రమ వస్తువులను నిరోధించే పాక్షిక విధానాలు అమలు చేస్తున్నాయని పేర్కొంటూ వాటికి 10 శాతం తక్కువ రేటు వర్తింపజేయాలని సూచించింది. ఇది కేవలం వాణిజ్య వివాదం కాదు.. ఇది భారత్-అమెరికా సంబంధాల్లో వ్యూహాత్మక లోతును క్రమంగా తగ్గించి, సంబంధాలను పూర్తిగా లావాదేవీల స్థాయికి దించే ప్రమాదకర పరిణామం. అంతర్జాతీయ అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన తర్వాత.. ప్రపంచ దేశాలపై సుంకాల ఒత్తిడిని పునరుద్ధరించడానికి ట్రంప్ యంత్రాంగం సెక్షన్ 301 మార్గాన్ని ఎంచుకుంది. ఈ కోణంలో చూస్తే, "బలవంతపు శ్రమ" అనే నైతిక ముసుగు వాణిజ్య యుద్ధానికి కొత్త ఆయుధమే. అమెరికా కార్మికులు అన్యాయమైన పోటీని ఎదుర్కొంటున్నారని, ఈ అసమానతను సహించేది లేదని యుఎస్‌టీఆర్ అధిపతి జేమీసన్ గ్రీర్ అన్నారు. ఈ వ్యాఖ్య నిజంగా కార్మిక హక్కులపట్ల శ్రద్ధతో కాదు, కోల్పోయిన సుంకాల అధికారాన్ని మళ్లీ సాధించుకోవడానికి చట్టబద్ధమైన మార్గం వెతుక్కోవడమే ఈ విచారణల అసలు లక్ష్యం! భారత్‌లో బలవంతపు శ్రమ అనే ఆరోపణ నిజమైనదైతే, అది వర్తమాన వాణిజ్య చర్చల నేపథ్యంలో కాకుండా చాలాకాలం క్రితమే లేవనెత్తి ఉండేవారు. సందర్భాన్ని బట్టి మారే నైతికత అనేది నైతికత కాదు, అది రాజకీయం మాత్రమే! అందువల్ల భారత్ ఈ ఆరోపణలను గంభీరంగా తీసుకుంటూనే, వాటి వెనకవున్న రాజకీయ ఉద్దేశాన్నీ స్పష్టంగా గుర్తించాలి. వ్యూహాత్మక స్పష్టత లేకుండా భావోద్వేగంతో స్పందించడం భారత్‌కు నష్టమే.

భారత్-అమెరికా సంబంధాల్లో సుంకాల సమస్య ఒక్కసారిగా వచ్చింది కాదు. ఇది దశలవారీగా పెరిగిన సంక్షోభం. ట్రంప్ పాలన మొదట భారత వస్తువులపై 25 శాతం రెసిప్రోకల్ సుంకాన్ని విధించింది. తర్వాత భారత్ రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు శిక్షగా మరో 25 శాతం జోడించి మొత్తం 50 శాతానికి చేర్చింది. ఇది అంతర్జాతీయ వాణిజ్య నియమాలను పక్కనపెట్టి.. ఏకపక్షంగా ఆర్థిక ఒత్తిడి తెచ్చే ధోరణికి స్పష్టమైన నిదర్శనం. రష్యానుంచి భారత్ చమురు కొనడం దేశ ఇంధన భద్రత అవసరాల నేపథ్యంలో తీసుకున్న స్వతంత్ర విదేశాంగ నిర్ణయం. అది అమెరికా విదేశాంగ విధానానికి లోబడి ఉండాల్సిన అవసరం లేదు. అలాంటి నిర్ణయానికి శిక్షగా వాణిజ్య సుంకాలు విధించడం వ్యూహాత్మక భాగస్వామ్యానికి అర్హమైన వ్యవహార శైలి కాదు. తర్వాత న్యాయస్థాన జోక్యంతో సుంకాలు తగ్గినా, ఇప్పుడు సెక్షన్ 301 కింద మళ్లీ 12.5 శాతం తోడవుతోంది. అంటే ప్రస్తుతం భారత్ వస్తువులపై మొత్తం సుంకం 22.5 శాతానికి చేరుతోంది. ఇది దక్షిణాసియాలో అత్యధికం. ఇదే సమయంలో వాషింగ్టన్ ప్రస్తుతం వ్యూహాత్మక మిత్రులుగా భావిస్తున్న బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లపై కేవలం 10 శాతం సుంకమే ఉంది. ఈ వ్యత్యాసం యాదృచ్ఛికమైనది కాదు, వ్యూహాత్మక ప్రాధాన్యతలను ప్రదర్శించే సాధనంగా సుంకాలను వాడుకోవడమే. భారత్‌వంటి పెద్ద ప్రజాస్వామ్యాన్ని, బలమైన ఆర్థిక వ్యవస్థ కలిగివున్న దేశాన్ని బంగ్లాదేశ్ లేదా పాకిస్తాన్‌తో పోల్చడమే తమాషాగా ఉంది. అయినా సుంకాల విషయంలో భారత్ అత్యంత నష్టపోయే స్థానంలో ఉంది. ఈ సుంకాల ప్రకటన వచ్చిన వారాలలోనే భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయి. వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ద్వైపాక్షిక ఒప్పందం 99 శాతం పూర్తైందని ప్రకటించారు. ఒకవైపు చర్చల ద్వారా సంబంధాలు బలపరుస్తామంటూ, మరోవైపు సెక్షన్ 301 పేరిట సుంకాల ఒత్తిడి పెంచడం.. ట్రంప్ పాలనా ద్వంద్వ విధానానికి అద్దంపట్టేదే! విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు భారత్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కి చెప్పిన కొద్ది రోజులకే ఈ సుంకాల ప్రతిపాదన రావడం ట్రంప్ పాలన అస్థిరమైన స్వభావాన్ని తెలియజేస్తోంది. మాటలకు చేతలకు మధ్య ఉన్న ఈ అగాధాన్ని భారత్ విస్మరించకూడదు.

భారత్ ఇప్పుడు చాలా జాగ్రత్తగా నడవాల్సిన సమయం. సెక్షన్ 301 ప్రతిపాదనపై జూలై 6 వరకు వ్యాఖ్యలు స్వీకరిస్తారు, జూలై 7నుంచి బహిరంగ విచారణలు జరుగుతాయి. ఇంటెరిమ్ ట్రేడ్ అగ్రిమెంట్ జూలై 24కు ముందు కుదిరితే భారత్‌ను సెక్షన్ 301 సుంకాలనుంచి కాపాడవచ్చు. అందువల్ల ఒప్పందాన్ని ముగించే ఒత్తిడి ఒకవైపుంది. కానీ తొందరపాటుతో వ్యవహరించడం దీర్ఘకాలంలో భారత్‌కు నష్టం. భారత్ ఇప్పటి వరకు అమెరికా సుంకాల చర్యలకు ప్రతీకారం తీర్చుకోకుండా చర్చల మార్గాన్నే ఎంచుకుంది. ఇది సంయమనం యొక్క లక్షణమే, అయితే సంయమనాన్ని బలహీనతగా చూడనివ్వకూడదు. ఏ వాణిజ్య ఒప్పందమైనా ట్రంప్ పాలన తర్వాత కూడా కొనసాగే విధంగా, అమెరికా కాంగ్రెస్ ఆమోదం పొందిన బలమైన చట్టబద్ధమైన రూపంలో ఉండాలి. ఇప్పుడు జరుగుతున్న చర్చలు సుంకాలు, మార్కెట్ యాక్సెస్, కస్టమ్స్ సౌలభ్యం, పెట్టుబడి చర్యలపై దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. వ్యాపారుల దృక్కోణంలో ఇవి ముఖ్యమైనవే, కానీ అంతకంటే కీలకమైన అంశం -రేపటి సుంకాల అనిశ్చితిని తొలగించే విధానపరమైన నిశ్చయత. అమెరికాతో వాణిజ్య సంబంధాలు భారత్‌కు ముఖ్యమే. ఎగుమతులు జీడీపీలో దాదాపు 20 శాతం పాత్ర పోషిస్తున్నాయి, అమెరికా అతిపెద్ద ఒంటరి మార్కెట్. కానీ అమెరికాకూ భారత్ అంతే అవసరం.. 1.4 బిలియన్ జనాభా కలిగిన మార్కెట్‌గా, చైనాను నిలువరించే వ్యూహాత్మక భాగస్వామిగా! "నువ్వు కొనకపోతే నష్టపోయేది నువ్వే" అనే వైఖరి ఒక్కతరఫు కాదు.. పరస్పర అవసరాన్ని గుర్తించి, ట్రంప్ పాలన ఏకపక్ష సుంకాలు విధించే అధికారాన్ని వదులుకోకపోతే ఒప్పందం కుదుర్చుకోవడానికి భారత్ తొందరపడాల్సిన అవసరం లేదు. ట్రంప్ తర్వాత వచ్చే పాలన కూడా ఈ ఒప్పందానికి కట్టుబడి ఉండే విధంగా హామీలు సాధించడమే భారత దౌత్యం ఇప్పుడు నిరూపించుకోవాల్సిన పరీక్ష!



## చక్కిలిగిలి రహస్యం!

పిల్లలైనా, పెద్దలైనా.. ఎవరైనా గిలిగింతలు పెట్టారంటే చాలు, నవ్వాపుకోవడం అసాధ్యం. ఒళ్ళు మెలిపెట్టుకుంటారు. కాళ్ళు చేతులు విదిలించుకుంటారు. గట్టిగా నవ్వుతూ "ఆపు! ఆపు!" అని బతిమాలుకుంటారు. కానీ ఆపమని చెప్పినా, లోపల ఏదో ఆనందంగా అనిపిస్తూనే ఉంటుంది. ఈ చిత్రమైన అనుభవానికి కారణం ఏమిటి? ఆ నవ్వు మనకు ఆనందం కొలదీ వస్తోందా? భయం కొలదీ వస్తోందా? మనకు మనమే గిలిగింతలు పెట్టుకుంటే ఎందుకు నవ్వు రాదు? ఇవన్నీ చాలా ఆసక్తికరమైన ప్రశ్నలు. వాటికి సమాధానాలు ఇంకా ఆసక్తికరం.

మీకు తెలుసా -గిలిగింతలు రెండు రకాలు. శాస్త్రవేత్తలు వాటికి "నిస్మేసిస్", "గార్గలేసిస్" అని పేర్లు పెట్టారు. మొదటిది -ఒంటిమీద చీమ పాకినప్పటి తేలికపాటి జలదరింపు. అది నవ్వు రాకపోవచ్చు, కానీ మీరు వెంటనే చేయి వేసి చూసుకుంటారు. రెండవది -ఎవరైనా మీ పక్కల్లో, పాదాల్లో పెట్టే గట్టి గిలిగింతలు. అవే తట్టుకోలేనంతగా నవ్వించేది! గార్గలేసిస్ అనేది మన జీవితంలో నవ్వు పుట్టించే అత్యంత మొదటి అనుభవం. పసిపిల్లలకు కూడా ఇది పని చేస్తుంది.

ఎవరైనా మనకు గిలిగింతలు పెట్టినప్పుడు.. చర్మం కిందవున్న నరాల చివరలు సిగ్నల్స్ మెదడుకు పంపిస్తాయి. మెదడులో "ఆంటీరియర్ సింగ్యులేట్ కార్టెక్స్" ఆ సిగ్నల్స్ అందుకుని ఆనందంగా పరిష్కరిస్తుంది. అందుకే మనం కోపంగా కాకుండా నవ్వుతాం. కానీ అదే సమయంలో "హైపోథాలమస్" అనే భాగం ఆ సున్నితమైన చోట్ల తాకినప్పుడు నొప్పి వస్తుందేమోనని అప్రమత్తమవుతుంది. ఈ రెండు సిగ్నల్స్ ఆనందం మరియు అప్రమత్తత కలిసి మనలో నవ్వు పుట్టిస్తాయి. అంటే గిలిగింతల నవ్వు అనేది సంతోషానికి, జాగ్రత్తకు కలిసిన మిశ్రమ ప్రతిస్పందన! వింతగా అనిపిస్తుందా? కానీ ఇదే నిజం.

మరి, మనమే పెట్టుకుంటే నవ్వు ఎందుకు రాదు అన్నది అందరికీ కలిగే సందేహం! దీనికి కారణం మెదడులోని ముఖ్యమైన భాగం "సెరెబెల్లమ్". మనకు మనమే తాకినప్పుడు సెరెబెల్లమ్ ముందే ఆ స్పర్శను అంచనా వేస్తుంది. "ఇది మనమే చేస్తున్నాం, ప్రమాదమేమీ లేదు" అని సోమాటోసెన్సరీ కార్టెక్స్‌కు సిగ్నల్ తగ్గిస్తుంది. దీన్ని శాస్త్రవేత్తలు "ప్రెడిక్టివ్ సప్రెషన్" అంటారు. సరళంగా చెప్పాలంటే --- మీరు మీ పాదానికి మీరే తాకినప్పుడు, మెదడుకు ముందే తెలుసు "ఇది నేనే చేస్తున్నాను" అని. కాబట్టి అది అలారం మోగించదు, నవ్వు రాదు!

పరిణామం ఏమి చెబుతోంది?

కోట్ల సంవత్సరాల పరిణామ క్రమంలో గిలిగింతలు ఎందుకు మనలో నిలిచిపోయాయి? పరిణామ జీవశాస్త్రవేత్తలు చెప్పే సిద్ధాంతం చాలా ఆసక్తికరంగా ఉంది. గిలిగింతలకు నవ్వడమనేది "నేను శత్రువును కాను, నన్ను కాపాడండి" అని చెప్పే సమర్పణ సంకేతం. ఒక కుక్క పెద్ద కుక్క ముందు వెల్లకిలా పడుకుని పొట్ట చూపించినట్టు.. "నేను దాడి చేయడం లేదు" అని చెప్పే భాష లాగా, మన నవ్వు కూడా. "ఇది ఆటే, ప్రమాదమేమీ లేదు" అని పరిసరాలకు తెలియజేస్తుంది. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో పరిణామ మనోవిజ్ఞాన శాస్త్రవేత్త రాబిన్ డన్‌బార్ చెప్పిన మాటలు మరింత ఆసక్తికరంగా ఉన్నాయి. "భాషకంటే ముందే నవ్వు పుట్టింది, పెద్ద సమూహాల మధ్య బంధం ఏర్పరుచుకోవడానికి ఉపయోగపడిన పరికరం." అంటే మన పూర్వీకులు మాటలు నేర్చుకోవడానికి ముందే గిలిగింతలతో నవ్వుకుంటూ స్నేహం చేసుకున్నారన్నమాట!

చివరగా ఒక్కమాట -తదుపరి ఎవరైనా మీకు గిలిగింతలు పెట్టినప్పుడు, మీరు నవ్వుతూ "ఆపు!" అని అరిచేటప్పుడు గుర్తుంచుకోండి.. ఆ నవ్వు వెనక కోట్ల సంవత్సరాల పరిణామ చరిత్ర ఉంది. మీ మెదడు ఒక్క క్షణంలో లెక్కలేనన్ని సిగ్నల్స్ ప్రాసెస్ చేస్తోంది. మీ పూర్వీకులు వారి మిత్రులతో ఆడుకున్న ఆట ఒక్కటే మీరు ఆడుతున్నారు, మీ మెదడు "ప్రమాదమేమీ లేదు.. ఇది ప్రేమ!" అని తెలుసుకుంటూ నవ్వు అనే అద్భుతమైన బహుమతి ఇస్తోంది. చక్కిలిగిలి అంటే కేవలం సరదా కాదు.. అది జీవరాశి ఏర్పరచుకున్న అందమైన బంధానికి చిహ్నం!

# హర్మ్యాజ్.. భారత్‌కు చేదుపాఠం!




ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖమేనీ హత్యకు ప్రత్యుత్తరంగా తెహ్రాన్ హోర్మజ్ జలసంధిని మూసివేసింది. ప్రపంచ ఇంధన వ్యాపారానికి ఇది అతి కీలకమైన సముద్ర మార్గం. దీని మూసివేత ప్రపంచవ్యాప్తంగా శక్తి సరఫరాను తీవ్రంగా దెబ్బతీసింది. ఇది కేవలం ఒక ప్రాంతీయ యుద్ధం కాదు -ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తం ఒక్క సముద్ర మార్గంపై ఎంత దారుణంగా ఆధారపడిందో బట్టబయలు చేసిన చారిత్రక మలుపు. యుద్ధం ప్రారంభమయ్యే ముందు బ్యారెల్ 70 డాలర్లుగా ఉన్న క్రూడ్ ఆయిల్ ధర మార్చిలో సగటున 103 డాలర్లకు చేరింది. యుద్ధం మొదలైన నాటినుంచి చమురు ధరల్లో 50 శాతం పెరుగుదల భారత్ దిగుమతుల బిల్లును పెంచింది, ద్రవ్యోల్బణాన్ని తీవ్రం చేసింది. రూపాయి కొత్త కనిష్ఠాలను తాకింది. ఈ ఆర్థిక సూచికలు కేవలం సంఖ్యలు కాదు.. ప్రతి శాతం పెరుగుదల వెనక కోట్లాది మధ్యతరగతి కుటుంబాల వంట గ్యాస్ ఖర్చు, పెట్రోల్ భారం, నిత్యావసరాల ధరలున్నాయి. భారత్‌కు హోర్మజ్ ఒక శక్తి జీవనరేఖ. దేశ ఎల్పీజీ దిగుమతుల్లో సుమారు 90 శాతం, క్రూడ్ ఆయిల్ దిగుమతుల్లో 46-50 శాతం ఈ జలసంధి నుంచే. అది మూతపడటంతో పట్టణాల్లో వంట గ్యాస్ కోసం క్యూలు, పెట్రోల్ బంకులు మూసుకుపోయిన దృశ్యాల్లాంటివి.. జాతీయ భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయి. దశాబ్దాలుగా శక్తి వైవిధ్యీకరణను నిర్లక్ష్యం చేసిన పాలసీ నిర్ణయాల వికృత ఫలితాలివి! మార్చి 4నుంచి ఇరాన్ హర్మ్యాజ్ జలసంధిని అధికారికంగా మూసినట్టు ప్రకటించింది. అక్కడ నడవడానికి ప్రయత్నించిన నౌకలను బెదిరించింది, దాడులు చేసింది. ఒక్కమార్గం మూసుకుపోతే మొత్తం వ్యవస్థ కకావికలమయ్యే స్థితిలో జాతి ఉండకూడదు. ఈ యుద్ధం భారత్‌కు కఠినమైన, తప్పించుకోలేని పాఠాలు నేర్పుతోంది. ఆ పాఠాలను మనం ఎంత త్వరగా అర్థం చేసుకుని అమలు చేస్తే, భవిష్యత్ సంక్షోభాలకు అంత బలంగా సిద్ధంగా ఉంటాం.

ఈ యుద్ధం భారత్‌కు కేవలం ఆర్థిక నష్టం మాత్రమే కాదు, దేశ విదేశాంగ విధానం, వ్యూహాత్మక స్వాతంత్ర్యం, రక్షణ సంసిద్ధత, మానవ వనరుల భద్రత అన్నీ ఏకకాలంలో పరీక్షకు గురవుతున్నాయి. పశ్చిమ ఆసియాలో దాదాపు కోటి మంది భారతీయులు జీవిస్తున్నారు, పని చేస్తున్నారు. వారు పంపే డబ్బు భారత ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన ఆధారస్తంభం. మోదీ ఈ యుద్ధం మొదలైన 48 గంటల్లో ఎనిమిది గల్ఫ్ దేశాల నాయకులతో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై ఇరాన్ డ్రోన్, క్షిపణి దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ పనిచేస్తున్న భారతీయుల భద్రతను కోరారు. ఇది సరైన చొరవే. కానీ దౌత్య చొరవ మాటల్లో ఉంటే సరిపోదు. గల్ఫ్ దేశాల్లోని భారతీయ కార్మికుల సంరక్షణకు నిర్దుష్టమైన అత్యవసర ప్రణాళికలు, వారిని సురక్షితంగా తరలించే సామర్థ్యముండాలి. భారత్ అమెరికాతో సాంకేతికత, ఆర్థికం, రక్షణ రంగాల్లో దగ్గరగా ఉంది; శక్తి భద్రత, చాబహార్ అనుసంధానం కోసం ఇరాన్‌తో సంబంధాలు అవసరం; ఇజ్రాయిల్‌తో రక్షణ భాగస్వామ్యం ఉంది; గల్ఫ్ రాజ్యాలతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలు ఉన్నాయి. ఇవన్నీ ఒకే సమయంలో సమతుల్యం చేయడం అసాధారణ దౌత్య సవాలు. ఈ సవాలు భారత్ ఆర్జించుకున్న వ్యూహాత్మక స్వాతంత్ర్య విధానానికి నిజమైన పరీక్ష. కానీ కొంతమంది విమర్శకులు భారత్ ఇరాన్ నాయకుడి హత్య తర్వాత కూడా, అమెరికా క్షిపణి దాడిలో అమాయక మహిళలు, పిల్లలు చనిపోయినా స్పందించకపోవడం భారత్ నిష్పాక్షికతను దెబ్బతీసిందని వ్యాఖ్యానిస్తున్నారు.

నిజమైన తటస్థత అనేది మాటల్లో చెప్పడం కాదు -నైతికంగా స్పష్టంగా ఉండటమే. ఇంకా తీవ్రమైన ఉద్రిక్తతలు నెలకొంటే ఇరాన్ దిగుమతులు, శక్తి సరఫరాలు మరింతగా దెబ్బతింటాయి; పాకిస్తాన్-చైనా మధ్యవర్తిత్వంతో సంఘర్షణ చల్లారితే, ప్రాంతీయ నాయకత్వంలో భారత్ పాత్ర తక్కువగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఈ అన్ని సందర్భాల్లో భారత్ వ్యూహాత్మక స్వాతంత్ర్యం కేవలం సిద్ధాంతంగాకాక, చర్యల ద్వారా నిరూపించబడాలి. రూపాయి డాలరుకు 92.6 స్థాయికి పడిపోయింది, బ్రెంట్ క్రూడ్ 97 డాలర్ల దగ్గర తచ్చాడుతోంది. ఇవి భారత్ నికర చమురు దిగుమతిదారుగా ఎంత దుర్బలంగా ఉందో తెలియజేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో తటస్థత అనేది నిజంగా ఖర్చుతో కూడుకున్న ఎంపిక. కానీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తే, అది సరైన ఎంపికే.

ఈ యుద్ధం ముగిసినా ముగియకపోయినా, భారత్ ఇప్పటి నుంచే దీర్ఘకాలిక సంస్కరణలకు సంకల్పం చేసుకోవాలి. శక్తి వైవిధ్యీకరణ అనేది కేవలం ఆర్థిక ప్రణాళిక కాదు.. అది జాతీయ భద్రతా అవసరం. రష్యా చమురు వాటా తగ్గించి పశ్చిమ ఆసియాపై ఆధారపడటం పెంచుకున్న నేపథ్యంలో, ప్రస్తుత సంక్షోభం భారత్ భౌగోళిక రాజకీయ అస్థిరతకు అత్యంత గురయ్యే స్థితిలో ఉందని మళ్లీ నిరూపించింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రెజిల్‌నుంచి శక్తి దిగుమతులు పెంచడం, దేశీయ సౌర, పవన, అణు శక్తి వనరులను వేగంగా అభివృద్ధి చేయడం ఇప్పుడు అత్యవసరం. రేపటి ఆవశ్యకత కాదు, నేటి అత్యవసర కర్తవ్యం. భారత్ వద్ద ప్రస్తుతం 2.1 కోట్ల బ్యారెళ్ల వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు మాత్రమే ఉన్నాయి. జపాన్ 26.3 కోట్లు, చైనా 139.7 కోట్లు కలిగి ఉన్నాయి. ఈ అంతరం అవమానకరం మాత్రమే కాదు, ప్రమాదకరం కూడా! వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను ప్రస్తుతం ఉన్న 60 రోజులనుంచి 120 రోజులకు రెట్టింపు చేయాలి. ఆ నిల్వలు భూగర్భ నిర్మాణాల్లో, విస్తరించిన ప్రాంతాల్లో సురక్షితంగా ఉండేలా చూడాలి. యుద్ధ సమయంలో శత్రుదేశం ఒక్కసారి కొట్టినా నిల్వలు నాశనం కాకుండా రక్షించే వికేంద్రీకృత నిర్మాణ వ్యవస్థ అభివృద్ధి చేయాలి. ఈ యుద్ధం హర్మ్యాజ్ జలసంధిలో ఇరాన్ సముద్రపు మైన్లు నాటడం, అమెరికా నావికాదళం 16 ఇరాన్ పడవలను నాశనం చేయడంవంటి దారుణమైన పరిణామాలకు దారితీసింది. తక్కువ ఖర్చుతో తయారయ్యే డ్రోన్లు, క్రూజ్ క్షిపణులు అత్యంత వ్యయప్రయాసలతో నిర్మించిన నౌకలను, సైనిక స్థావరాలను నాశనం చేయగలుగుతున్నాయి. ఇది అసమాన యుద్ధ విధానం యొక్క కొత్త ముఖం. భారత నౌకాదళం, వైమానిక దళం తమ వాయు రక్షణ వ్యవస్థలు, సముద్ర గస్తీ సామర్థ్యాలను ఈ కొత్త యుద్ధ విధానాల దృష్ట్యా తక్షణమే సమీక్షించాలి. అదే సమయంలో మన సొంత దేశంలో డ్రోన్ తయారీ, క్షిపణి నిరోధక వ్యవస్థల అభివృద్ధికి రక్షణ బడ్జెట్‌లో ప్రాధాన్యతనివ్వాలి. ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికా, గల్ఫ్ రాజ్యాలమధ్య నిజమైన తటస్థతను, నైతిక స్పష్టతను పాటించాలి. ఈ యుద్ధంలో ఒకవైపునకు మొగ్గుచూపకుండా, అన్ని పక్షాలతో సంభాషణ నిర్వహించే విధానమే భారత దీర్ఘకాలిక ప్రయోజనాలకు సేవ చేస్తుంది. ఈ యుద్ధం ముగిసిన తర్వాత పునర్నిర్మాణంలో, శాంతి స్థాపనలో భారత్ నిర్మాణాత్మక పాత్ర పోషించాలి. అది జరగాలంటే ఇప్పటి నుంచే అన్ని పక్షాలతో నిరంతర సంభాషణ కొనసాగించాలి. చరిత్ర పాఠాలు నేర్చుకున్న జాతులు బలపడతాయి, నేర్చుకోని జాతులు అదే తప్పులను పునరావృతం చేస్తాయి. హర్మ్యాజ్ మంటలు ఆరిపోయేలోపే భారత్ తన శక్తి వ్యవస్థను, రక్షణ సంసిద్ధతను, దౌత్య వ్యూహాన్ని మూడింటినీ ఒకే సమయంలో సమగ్రంగా సంస్కరించుకోవాలి. ఇది విధి విధించిన అవకాశం, వదులుకోకూడని బాధ్యత. ■



పని చేస్తుండటాన్ని అందరూ చూడాలని ఆరాట పడకండి. ఎవరూ గమనించకున్నా పర్వాలేదు, మీ దారిన మీరు నడవండి. గుర్తింపు కోసం పని చేస్తున్నారంటే, మీ శక్తిని మీరు వేరొకరికి తాకట్టు పెట్టినట్టే. అవతలి వ్యక్తి చూస్తున్నాడా? లేదా అనే దానిపై మీ మనసు ఆగిపోతుంది, పనీ ఆగిపోతుంది. చప్పట్లు కొట్టేవారు లేకపోయినా వేదిక మీద నిలబడగలిగే వారే నిజమైన కళాకారులు. అలాగే, గుర్తింపు రాకపోయినా అదే నిబద్ధతతో కొనసాగే వారే నిజమైన విజేతలు. ఇతరుల దృష్టి అక్కర్లేదని మీకు మీరు నిరూపించుకున్న రోజే.. మీరు నిజంగా సార్వభౌమంగా బతుకుతున్నట్లు!


-మహాదేవ

వింతల్లో వింతలు

## గ్లోవిస్ లీడర్




సముద్రంలో తేలే పార్కింగ్ లాట్ అంటే నమ్ముతారా? హుండాయ్ కంపెనీ ఆర్డరు మేరకు చైనా నిర్మించిన 'గ్లోవిస్ లీడర్' అనే భీకర నౌక ఏకంగా 10,800 వాహనాలను ఒకేసారి మోసుకెళ్ళగలదు! 230 మీటర్ల పొడవు, 40 మీటర్ల వెడల్పు కలిగిన ఈ నౌకలో 14 అంతస్తుల వాహన డెక్కులున్నాయి. పెట్రోల్ కారు మొదలు హైడ్రోజన్ వాహనం వరకు, చిన్న కారు నుండి భారీ ట్రక్కు వరకు అన్నీ సర్దుకుంటాయి! గతంలో రికార్డు సాధించిన 'హాగ్ అరోరా' నౌక 9,100 వాహనాలు మోసేది. గ్లోవిస్ లీడర్ దాన్ని 1,700 వాహనాల తేడాతో వెనక్కి నెట్టింది. సముద్రంపై పోటీ కూడా ఇలా ఉంటుందా అని ఆశ్చర్యమేస్తోంది కదా!




## ఫస్ట్ డే రూ.135 కోట్ల గ్లోబల్ గ్రాస్..

2026 సంవత్సరానికి రెండో అతి పెద్ద ఓపెనింగ్‌గా రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా అభిమానుల నిరీక్షణకు ఆనందాన్నిచ్చింది. తొలి రోజు మొత్తంగా 13,259 షోలలో దాదాపు 7 లక్షల మంది సినిమాను వీక్షించారు. ప్రివ్యూలో రూ.18.50 కోట్లు, డే-1లో రూ.51 కోట్లు వసూలు చేసి, మొత్తం ఓపెనింగ్ రూ.69.50 కోట్లకు చేరింది. గ్లోబల్‌గా తొలి రోజే రూ.100 కోట్ల మార్కు దాటింది. ఈ విజయంతో 'పెద్ది' 2026లో విడుదలైన భారతీయ చిత్రాలలో (రణ్‌వీర్ సింగ్ 'ధురంధర్-2' రూ.145 కోట్లు) రెండో స్థానంలో నిలిచింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో నిర్మితమైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో రామ్‌చరణ్ మారుమూల గ్రామ క్రీడాకారుడిగా ఫ్యాన్స్‌ని మెప్పించగలిగాడు. జాన్వీ కపూర్, శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు ప్రధాన తారాగణం. రెహ్మాన్ నేపథ్య సంగీతం అందించిన చిత్రం మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నిర్మితమైంది. తెలుగు వెర్షన్ ఒక్కటే రూ.47.20 కోట్లు వసూలు చేయగా, హిందీ వెర్షన్ రూ.3 కోట్లు జమ చేసింది. రామ్‌చరణ్‌కు ఇది చాలా కీలకమైన విజయం. 'గేమ్ ఛేంజర్' ఫ్లాప్ తర్వాత చేసిన 'పెద్ది' -చరణ్ స్టార్ పవర్‌కు తిరిగి తలపాగా అలంకరించినట్టే. తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలు, భావోద్వేగం రెండూ ప్రేక్షకులను ముగ్ధులను చేశాయని ట్రేడ్ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రేక్షక స్పందన అద్భుతంగా ఉందని, సెలెబ్రిటీ ప్రివ్యూలో ఉపాసన, సుకుమార్ చిత్రం వీక్షించారన్న వార్తలు వస్తున్నాయి. వారాంతపు వసూళ్లు మరింత పెరగవచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా.

హాట్ స్టార్!




## పుట్టిన రోజునే చివరి సినిమా?

తమిళ నటుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి విజయ్ చివరి సినిమా 'జన నాయగన్' విషయంలో ప్రతి అప్‌డేట్ ఒక సెన్సేషనే. వినోత్ దర్శకత్వంలో రూపొందిన తమిళ యాక్షన్ థ్రిల్లర్.. జనవరిలోనే విడుదలకు ప్రయత్నించినా పలుమార్లు వాయిదా పడటం తెలిసిందే. ఇప్పుడు జూన్ 22న దళపతి విజయ్ 52వ పుట్టిన రోజున విశ్వవ్యాప్తంగా సినిమా విడుదల కానుందన్న టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రం తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో విడుదల కానుంది. సినిమాలో విజయ్ పక్కన పూజా హెగ్డే, బాబీ డియోల్, మమిత బైజు, ప్రకాష్ రాజ్, ప్రియమణి, గౌతమ్ వాసుదేవ్ మీనన్ ముఖ్య పాత్రలు పోషించారు.



అనిరుధ్ రవిచందర్ సంగీతం, సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫీతో నిర్మాత వెంకట్ కె నారాయణ సినిమా నిర్మించారు. -"నా కెరీర్ పీక్‌ని వదులుతున్నాను. నా జీవితాన్నీ వదిలిపెడుతున్నాను. మీ నమ్మకంపై రాజకీయాలలో అడుగు పెడుతున్నా" అంటూ గతంలో ప్రకటించడం తెలిసిందే. మే 10న తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 'జన నాయగన్' ఒక మెగా ఈవెంట్‌గా మారింది. జూన్ 19కి విడుదల కావాలంటే, సమాంతరంగా సమంత తెలుగు సినిమా 'మా ఇంటి బంగారం', బాలీవుడ్ 'కాక్టెయిల్-2'తో క్లాష్ తప్పదు. అయితే విజయ్ అభిమానులకు మాత్రం తేదీలు, క్లాష్‌లతో సంబంధం లేదు. దళపతి సినిమా విడుదలైతే చాలు!

## 'ధావన్'లకు వర్కౌటవుతుందా?

హై జవానీతో ఇష్క్ హోనా హై.. దర్శకుడు డేవిడ్ ధావన్ ఆఖరి సినిమా విడుదలైంది. వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్, పూజా హెగ్డెలతో వచ్చిన ముచ్చటైన లవ్ ట్రయాంగిల్ స్టోరీ ఇది. ఈ సినిమా ప్రత్యేకతేమిటంటే -ఇది దర్శకుడు డేవిడ్ ధావన్ చివరి సినిమా. 46 చిత్రాల దర్శకత్వ అనుభవంతో డేవిడ్ రిటైర్మెంట్ ప్రకటించారు. "ఇది నా 46వ చిత్రం. ప్రేక్షకులను ఆనందింపజేయడమే నాకు అత్యంత సంతోషం కలిగిస్తుంది" అంటూ రిటైర్మెంట్‌ను ప్రకటించారు డేవిడ్ ధావన్. 'మైన్ తేరా హీరో', 'జుడ్వా-2', 'కూలీ నంబర్-1' తర్వాత.. వరుణ్ ధావన్‌కు ఇది డేవిడ్ ధావన్‌తో నాలుగో సినిమా. వరుణ్-డేవిడ్ జంట బాక్సాఫీస్‌లో 'జుడ్వా-2'తో పెద్ద హిట్ తెచ్చిన నేపథ్యంలో.. ఈ సినిమాపై ఆశలు ఎక్కువగానే ఉన్నాయి. కానీ ప్రారంభ అడ్వాన్స్ బుకింగ్ సంఖ్యలు నిరాశగా ఉన్నాయి. విడుదలకు ముందు రోజు వరకు కేవలం రూ.1.06 కోట్ల అడ్వాన్స్ మాత్రమే నమోదైంది. ట్రేడ్ నిపుణులు తొలిరోజు వసూళ్లు రూ.6 నుంచి రూ.9 కోట్ల మధ్య ఉంటాయని అంచనా వేస్తున్నారు.
కుటుంబ ప్రణాళికల విషయంలో వచ్చిన వివాదంతో వివాహం విచ్ఛిన్నమైన జాస్ (వరుణ్ ధావన్), విదేశాల్లో కొత్త ప్రేమను వెతుకుతాడు. కానీ ఊహించని రహస్యాలు, చిక్కుబడ్డ సంబంధాల మధ్య ఎలా ఇరుక్కుపోయాడన్నది కథ. మనీష్‌పాల్, చంకీ పాండే, జిమ్మీ శేర్‌గిల్, మౌనిరాయ్ సహాయ పాత్రల్లో ఉన్నారు. 'పెద్ది' చిత్రం.. ఈ సినిమాకు సవాలే!



## చైతూ నిర్మాతగా దూత-2



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోస్‌లో అక్కినేని నాగ చైతన్య తన సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ తర్వాత ఓటీటీపైనా కొన్నాళ్ల కితం ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అక్కినేని కుటుంబానికి ఆస్థాన దర్శకుడులాంటి విక్రమ్ కె కుమార్‌తో చేసిన 'దూత' అనే హారర్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ సూపర్ హిట్ అయ్యి తన సాలిడ్ డెబ్యూగా నిలిచింది. అయితే దూత సీక్వెల్‌ని కూడా మేకర్స్ అనౌన్స్ చేయగా ఇపుడు దీనిపై నాగ చైతన్య బిగ్ అప్డేట్‌ని అందించాడు. కింగ్ నాగార్జున క్లాప్‌తో దూత సీజన్-2ని ఇప్పుడు మొదలు పెట్టినట్టు చైతు కన్ఫర్మ్ చేసాడు. అంతేకాకుండా ఇదే సిరీస్‌కి తాను నటుడుగానే కాకుండా నిర్మాతగా కూడా కొత్త స్టెప్ తీసుకుంటున్నట్టు నాగ చైతన్య రివీల్ చేయడం మరింత ఎగ్జైటింగ్‌గా మారింది. ఇక ఈసారి సీజన్‌లో విక్రమ్ కే కుమార్ ఏం ప్లాన్ చేసారో చూడాల్సిందే. ప్రస్తుతం చైతు తన 'వృషకర్మ' అనే భారీ సినిమా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. దాని తర్వాత దూత-2లో ఫుల్ ఫ్లెడ్జ్‌గా దిగనున్నాడు.

## అప్‌డేట్స్ కాదు, విడుదలెప్పుడు?

టాలీవుడ్ సీనియర్ హీరోస్‌లో వెంకీ మామ కూడా వరుస బ్లాక్ బస్టర్ హిట్స్‌తో ఫుల్ ఫామ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. తన బ్యాక్ టు బ్యాక్ హిట్స్ తర్వాత మాటల



మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఆదర్శ కుటుంబం అనే ఫ్యామిలీ యాక్షన్ డ్రామా చేస్తున్నారు. అయితే ఈ సినిమాకి సంగీత దర్శకుడు థమన్ మధ్యలో యాడ్ అయ్యిన సంగతి తెలిసిందే. ఇప్పుడు థమన్ ఈ సినిమా మ్యూజిక్ పనుల్లోనే బిజీగా ఉన్నట్టు అప్డేట్ అందించాడు. కానీ అభిమానులు మాత్రం అంత పాజిటివ్‌గా అయితే లేరు. సినిమాని ఈ ఏడాది వేసవి రిలీజ్‌కి ప్రామిస్ చేశారు. కానీ విడుదల చేయలేదు. దీనితో ఈ అప్డేట్స్ కాదు రిలీజ్ ఎప్పుడు అని ఎదురు చూస్తున్నారు. సో దీనిపై ఏమన్నా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఇక ఈ సినిమాని సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## అలాంటి పాత్రలే వస్తున్నాయి..

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు హృతిక్ రోషన్ తాను ఇప్పటివరకూ చేసిన పాత్రలను కాకుండా కొత్తగా ప్రయత్నించ డానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. దర్శకులు తనను కేవలం పాజిటివ్ రోల్స్ కోసమే సంప్రదించడం కొంత నిరాశ కలిగిస్తోందన్నారు. ప్రస్తుతం ప్యారిస్ పర్యటనలో ఉన్న హృతిక్ ఈఫిల్ టవర్ దగ్గర దిగిన సెల్ఫీని పంచుకున్నారు. దీనికి ఆసక్తికరమైన క్యాప్షన్ పెట్టారు. "ఎలాంటి పాత్రలు చేయాలనుకుంటున్నారని కొంతమంది నన్ను అడిగారు. దానికి అనుకోకుండా నా మనసులో నుంచి ఓ సమాధానం వచ్చింది. 'లక్ బై ఛాన్స్' సినిమాలో నేను చేసిన 'జాఫర్' పాత్ర లాంటివి చేయాలనుందని చెప్పా. సరిగ్గా అలాంటి పాత్రే కావాలి. కథ దొరికితే నేను అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నాను. కానీ, దర్శకులు నన్ను కేవలం మంచివాడిగా నటించే హీరో పాత్రలకే పరిమితం చేస్తున్నారు" అని పేర్కొన్నారు. ఇక ఈ పోస్టుకు ఆ చిత్ర దర్శకుడు జోయా అక్తర్ రిప్లై పెట్టారు. త్వరలోనే దీని గురించి మాట్లాడుకుందామన్నారు. 2009లో విడుదలైన 'లక్ బై ఛాన్స్'లో హృతిక్ జాఫర్ అనే పాత్రలో నటించారు. అది నెగెటివ్ షేడ్స్ ఉన్న రోల్ కావడంతో ఆయన విలన్ పాత్రల్లో నటించాలని అనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం హృతిక్ 'క్రిష్-4' సినిమాతో త్వరలోనే దర్శకుడిగా కూడా పరిచయం కానున్న విషయం తెలిసిందే.



## ఓటీటీకి వచ్చేసిన కేడి

కన్నడ యాక్షన్ హీరో ధృవ్ సార్జా హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రమే 'కేడీ ది డెవిల్'. ఒక భారీ యాక్షన్ సినిమాగా వచ్చిన ఈ చిత్రం కన్నడలో ఓ మోస్తరుగా వసూళ్లు రాబట్టింది కానీ తెలుగులో మాత్రం ఫ్లాప్‌గానే నిలిచిపోయింది. ఇలా ఫైనల్‌గా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమా తాలూకా స్ట్రీమింగ్ హక్కులను జీ 5 సొంతం చేసుకోవడం తెలిసిందే. కేడీ శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చింది. భారీ సెట్టింగ్‌లు మాస్ యాక్షన్ మూమెంట్స్ ఉన్నప్పటికీ సినిమాలో అనవసర ఓవర్ ఎలిమెంట్స్ కూడా బాగా యాడ్ చేయడంవల్ల ఆడియెన్స్‌కి అంతగా ఎక్కలేదు. కానీ బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్ రోల్ మాత్రం పీక్ ఎక్స్‌పీరియన్స్‌ని థియేటర్లులో అందించింది. సో ఈ సినిమాని ఓటిటిలో చూడాలి అనుకుంటే జీ 5లో కన్నడతోపాటుగా తెలుగు కూడా స్ట్రీమింగ్ అవుతుంది చూడొచ్చు. ఇక ఈ సినిమాకి ప్రేమ్ దర్శకత్వం వహించగా కిచ్చా సుదీప్ విలన్ క్యామియో రోల్ చేశారు. అలాగే కేవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మాణం వహించారు.

